

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు దాసరి కళావతి

నవ తెలంగాణ కొమురవెల్లి

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మండల పరిధిలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

ఇంకా పెండింగ్ బిల్లులు రావడం లేదనీ నెలలు దాటిపోయిన బిల్లులు ఇవ్వడం లేదన్నారు. మధ్యాహ్న కార్మికులకు సదుపాయాలతో పాటు వంట గిన్నెలు సామాగ్రి ఇవ్వాలన్నారు. మెస్ బిల్లులు పెంచాలని, ఈ.ఎస్.ఐ.పిఎఫ్ ప్రమాద బీమా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆరుట్ల రవి, రమేష్, పద్మ ,చంద్రకళ, వీరమని, పుష్ప, భార్గవి, బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
నవతెలంగాణ
1
సోమవారం 28 ఆగస్టు 2023

పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండి

- కుల సంఘ భవనాలు ఆత్మగౌరవానికి ప్రతీక
- పలు గ్రామ కుల సంఘ భవనాలకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన మంత్రి హరీశ్ రావు













నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని వివిధ గ్రామ కుల సంఘ భవనాలు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల సంఘాలు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలని, సద్దితిన్న రేవు తలవాలని రూరల్ మండలంలోని రాంపూర్ రూ.10 లక్షలు రెడ్డి కమ్యూనిటీ, బండచర్లపల్లి రూ.5 లక్షలు విలేజ్ ఫంక్షన్ హాల్, చిన్నగుండవెల్లి రూ.10 లక్షలు ముదిరాజ్ కమ్యూనిటీ, ఇర్కోడ్ రూ.10 లక్షలు విలేజ్ ఫంక్షన్ హాల్, తొర్నాల రూ.3 లక్షలు రజక కమ్యూనిటీ హాల్, తొర్నాల రూ.6.50 లక్షలు మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్, నిధులను మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసిన మంత్రికి సర్పంచులు, ప్రజాప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు.

దివ్యాంగులను గౌరవించిన ఒకే నాయకుడు కేసీఆర్

నవ తెలంగాణ-సిద్దిపేట

దేశంలో దివ్యాంగులను గౌరవించిన ఒకే నాయకుడు కేసీఆర్ అని, ఒక్కొక్క వికలాంగుడు ఒక్కొక్క కేసీఆర్ కావాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో బీడీ టేకేదార్లకు నూతన పించన్ మంజూరు, దివ్యాంగులకు పించన్ల పెంపు పత్రాల పంపిణీ, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ఉత్తర్వు పత్రాలను ఆదివారం పంపిణీ మంత్రి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్ళు డిక్లరేషన్ మీద డిక్లరేషన్ చేస్తున్నారని, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సొంత రాష్ట్రం కర్ణాటకలో మొదట డిక్లరేషన్ చేయాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వెయ్యి రూపాయల పింఛన్ మాత్రమే ఇస్తున్నారని, తెలంగాణలో మాత్రం అంత ఇస్తాం... ఇంత ఇస్తాం అని నోటికి ఏదోస్తే అదే మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ వాళ్ల నోటికి మొక్కాలి.. వాళ్ళు తెలంగాణలో వచ్చేది లేదు సచ్చేది లేదని అన్నారు. దేశంలోని కర్ణాటక, చత్తీస్ ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలో ఉండి వెయ్యి రూపాయల పింఛను మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. బండి సంజయ్ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి పోతే బండి ఇస్తామని చెప్పారని గుర్తు చేసి ఇప్పటికీ బండి లేదు.. గుండు లేదని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వెయ్యికి మించి పెన్షన్ ఇవ్వడం లేదని, రాష్ట్రంలో 5 లక్షల 5 వేల 225 మంది దివ్యాంగులు ఉన్నారని, దివ్యాంగులు ప్రేమ కలవారని, మాటమీద ఉంటారని మీరు అడగకున్నా పెన్షన్ సీఎం కేసీఆర్ పెంచారని అన్నారు. గృహ లక్ష్మి పథకంలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని వికలాంగులు దివించాలని కోరారు. దేశంలోనీ 16 రాష్ట్రాల్లో బీడీలు చేసేవారు ఉంటే ఎక్కడ బీడీ పెన్షన్ ఇవ్వడం లేదని, బీడీ కార్మికులకే కాదు బీడీ టేకేదార్లకు 2016పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. మనకు అన్నం పెట్టే కేసీఆర్ మనం కాపాడుకోవాలని కోరారు. జిల్లాలో జూనియర్ పంచాయితీ సెక్రటరీలు బాగా పని చేసి జిల్లాకు అవార్డుల పంట పండించారని అభినందించారు. జిల్లాలో 167మందికి రెగ్యులర్ చేస్తున్నామని, మిగిలిన 11 మందిని త్వరలోనే చేస్తామని ధీమానిచ్చారు. ఏ రాష్ట్రంలో లేని వసతులు ఇక్కడ కల్పిస్తున్నామని, కాంగ్రెస్ హయాంలో 5 గ్రామాలకు ఒక పంచాయతీ సెక్రటరీ ఉండేవారని, కానీ తెలంగాణ వచ్చాక మారిన పరిస్థితులకు అనుగుణంగా జిల్లాను మరింత అగ్రభాగాన నిలిపేలా సెక్రటరీలు నూతన ఉత్తేజంతో మరింత ముందుకు సాగాలని సూచించారు. సీఎం కేసీఆర్ ఆలోచన వల్లే రెగ్యులరైజేషన్ చేశారని మరువొద్దని అన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎంతోమంది సీఎంలు మారిన అభివృద్ధి అంతంత మాత్రమే ఉండేదని, కానీ మన సీఎం కేసీఆర్ వచ్చాక అభివృద్ధి, సంక్షేమంలో ఏన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంత ప్రజలు స్థితి గతులు తెలిసిన వ్యక్తి అని అన్నారు. పింఛన్లు పెంచిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ ప్రభుత్వం పై మీ ఆశీర్వాదం ఉండాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజా శర్మ, ఎం ఎల్ సి లు వంటేరు యాదవ రెడ్డి, కూర రఘోతం రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దేవేందర్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ కొండపాక : ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తల్లి చిట్టి లక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదివారం మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు దేవేందర్ రెడ్డిని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తోపాటు నాయకులు దేవేందర్ రెడ్డిని పరామర్శించారు. అంత్యక్రియల్లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, నాయకులు గుడాల భాస్కర్, అనంతుల ప్రశాంత్, రాగల దుర్గయ్య, నూనె కుమార్ చింతల సాయిబాబా పోల్కంపల్లి నరేందర్ నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీలకు బడ్జెట్‌లో పెద్దపీట

నవ తెలంగాణ - సిద్దిపేట: కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ముస్లింల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ బడ్జెట్లలో నిధులు తక్కువగా కేటాయిస్తున్నారని, తెలంగాణలో ముస్లిముల సంఖ్య తక్కువ ఉన్న బడ్జెట్‌లో పెద్దపీట వేశామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని నిమ్రా గార్డెన్ లో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లోకి కాంగ్రెస్ నుండి అతిక్ అహ్మద్, సజ్జు తో పాటు 100 మంది నాయకులు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో.. సేవా కార్యక్రమాల్లో అందరం కల్సి పని చేయాలన్నారు. సామాజిక సేవలో ముందుంటున్న అతిక్ కును పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. సిద్దిపేటలో 5 కేంద్రాల్లో నేను భోజనం పెట్టిస్తున్న, ప్రభుత్వ ఆస్పత్రిలో పేషేంట్ లతో పాటు సహాయకులు భోజనం అందిస్తున్నాము, రైతు బజార్, ముస్తాబాద్ చౌక్, గ్రంథాలయం ఇలా ప్రజల కు భోజనం పెట్టిస్తున్న అని, అతిక్ కూడా తనవంతుగా పేదలకు అన్నదానం చేస్తున్నాడని అన్నారు. సిద్దిపేట లో 2600 డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మాణం చేశామని, అందులో పేద ముస్లిం కుటుంబాలకు 650 డబుల్ బెడ్రూం ఇండ్లు అందించామని అన్నారు. తెలంగాణ లో 9ఏళ్ల నుండి హిందు, ముస్లిం గొడవలు లేవని, హిందు, ముస్లిం బాయ్ బాయ్ అన్నట్లు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నామని, మణిపూర్ , కర్ణాటక ప్రాంతంలో ఏం జరిగిందో మనకు తెలుసు అని అన్నారు. సీఎం కేసీఆర్ మైనార్టీలను ఆదుకోవడం కోసం లక్ష రూపాయల రుణ సహాయాన్ని, షాధిముబారక్ ఇస్తున్నామని అన్నారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో మైనార్టీలకు అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల ఏర్పాటు, రుణాల మంజూరు, ఇమామ్లకు వేతనాలు ఇలా ముస్లింలకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావుల కృషితో లబ్ధి చేకూరింది అన్నారు. పార్టీ లో చేరిన అతిక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి చేస్తున్న పనులు నచ్చి చేరానని, ఇప్పుడు మంత్రి హరీశ్ రావు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు. మంత్రి చేస్తున్న అభివృద్ధి లో భాగస్వామ్యం అవుతనని, వచ్చే ఎన్నికల్లో లక్షా 50వేల మెజార్టీ కి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, రాధాకృష్ణ శర్మ , కొండం సంపత్ రెడ్డి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు దేవాలయాల అభివృద్ధి నిధులు మంజూరు

నవ తెలంగాణ-సిద్దిపేట : సిద్దిపేట నియోజకవర్గంలో ఆరు దేవాలయాల అభివృద్ధికి రూ.కోటి 98 లక్షల 50 వేల నిధులు మంజూరు అయ్యాయని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఆదివారం ఆలయాల ప్రతినిధులకు, గ్రామస్తులకు మంజూరు పత్రాలను క్యాంపు కార్యాలయంలో మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సీఎం కేసీఆర్ ధార్మిక దార్శనికుడని, రాష్ట్రంలో అనేక దేవాలయాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లో ఇప్పటికే ప్రభుత్వ పరంగా 50కి పైగా ఆలయాలు అభివృద్ధి చేసుకున్నామని, వ్యక్తి గతంగా వందలాది ఆలయాలకు సహకారం అందించానని తెలిపారు. త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంబిస్తామని వెల్లడించారు. మంత్రి హరీశ్ రావు దైవ సంకల్పులు , ధార్మిక దార్శనికులు అని ఆలయాల ప్రతినిధులు కొనియాడారు. నియోజకవర్గం లో అనేక జీర్ణ దేవాలయాలను పునరుద్ధరణ, అభివృద్ధి చేపట్టి గొప్ప ధార్మికతను చాటుకున్నారన్నారు. నిధులు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులను అభినందించిన మంత్రి

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం లోని గజ్వేల్ మండలం పిడిచేడు గ్రామానికి చెందిన గజ్వేల్ జెడ్పిటిసి పంగ మల్లేశం నాగరాణి కుమారుడు కుమార్తె పంగ శివ నందన్ కుమార్, పంగ అక్షర వీణలను రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అభినందించారు. ఆదివారం మంత్రి నివాసంలో ఇరువురు విద్యార్థులు 2023, 24 సంవత్సరంకు సంబంధించిన నీట్ ఎగ్జాంలో మెరిట్ ర్యాంకు సంపాదించడంతో ఇద్దరి విద్యార్థులకు ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించినట్లు వారి తండ్రి గజ్వేల్ జెడ్పిటిసి పంగ మల్లేశం తెలిపారు. విషయంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు దగ్గరికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇద్దరికీ పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించి బాగా చదువుకొని పేద ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, వర్గల్ మండల్ జెడ్పిటిసి బాలు యాదవ్, జగదేవ్పూర్ మండల్ ఎంపీపీ బాలేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కోహెడ

కోహెడ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, కోహెడలో నడుపబడుచున్న చిన్నకోడూరు కళాశాలలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కెవి చలపతి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎంపీసీ , బైపీసీ గ్రూపులలో గల సీట్ల భర్తీకి ఎస్ఎస్సి ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుండి ఈనెల 29వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కోహెడ బైపీసీలో ఎస్సీ 15, మైనారిటీ 2, ఎస్టీ ఒక్కరు మొత్తం 18 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. అలాగే చిన్నకోడూరు ఎంపీసీలో ఎస్సి 7, ఎస్టీ ఒక్కరు, మైనారిటీ 2 మొత్తం 10, బైపీసి లో ఎస్సి 14, బీసీ 3 మైనారిటీ 2, ఓసి ఒకరు మొత్తం 20 సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ప్రవేశం పొందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి మించిన నాణ్యమైన విద్య వైద్యం అందుతుందని ఉచిత భోజనం, పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, దితర సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయపల్లి గ్రామానికి చెందిన 20 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం ఎంపీ స్వగృహమైన పోతారంలో సిద్దిపేట రాజు, కర్ణాకర్, కనకేశ్వర్, చందు, అనిల్, రాజు, సత్యం, కృష్ణ, కార్తీక్, బాబు, వంశీ, స్వామితో పాటు పలువురు యువతకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ,దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు.గత ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చెప్పిన మాయ మాటలు నమ్మిన యువతను మోసం చేశారని ఆరోపించారు. ఇప్పుడు యువత రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి , పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న స్వామి, ఉప సర్పంచ్ దేవరాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పర్స సత్యం, బూత్ కమిటీ అధ్యక్షులు రాజేందర్, గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడు సంపతి నరేష్ ,మాజీ సర్పంచ్ బత్తుల ఎల్లం, గ్రామ సీనియర్ నాయకులు దుబ్బ రాజయ్య చింతల బాలమల్లు, సారుగు చంద్రం, యువకులు వరప్రసాద్ ,అజయ్, తదితరులు ఉన్నారు.


ముదిరాజ్ సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ గ్రామంలో రాష్ట్ర బీసీ రత్న అవార్డు గ్రహీత మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు ముదిరాజ్, యువజన అధ్యక్షులు హేమ సురేష్, మహిళా అధ్యక్షురాలు, కొన్ని జయమ్మ, ముదిరాజ్ ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అల్లాదుర్గ సురేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జగదేవపూర్ గ్రామ ముదిరాజ్ నూతన కమిటీ ఏర్పాటు చేసి జగదేవపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం కమిటీ నియమించారు. అధ్యక్షులు కోనమైన బాలయ్యను, యువజన అధ్యక్షులు చింతకింద శ్రీకాంత్ మరియు మహిళా అధ్యక్షురాలు బచ్చలి సంతోష భర్త కృష్ణ ముదిరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకిషన్, నర్సింలు ,చంద్రం, పరమేశ్వర్, శీను, కరుణాకర్, బలరాం రాజయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అవుట్సోర్సింగ్ జిల్లా అధ్యక్షులుగా తిరుపతి



నవ తెలంగాణ - సిద్దిపేట

ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీ సంక్షేమ శాఖలో పని చేస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, డైలీ వేజ్ ఉద్యోగులతో కలిసి సిద్దిపేట జిల్లా నాలుగో తరగతి ఔట్సోర్సింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా జే తిరుపతిని ఎన్నుకున్నట్లు తెలంగాణ అవుట్సోర్సింగ్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ తెలిపారు. ఆదివారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షులుగా ఎం ప్రకాష్ , జనరల్ సెక్రెటరీగా గంగా సింగ్ (శ్రీను), ఉప ప్రధాన కార్యదర్శిగా కే భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా ఐ వెంకట్ రెడ్డి, రమేష్, సులోచన, పద్మ, హంస, బాల లక్ష్మి, కిషన్, రమేష్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యొక్క సమస్యలను, సమాన పనికి సమాన వేతనం, ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే మాదిరిగా వేతనాలు చెల్లించాలని, ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి నేరుగా ప్రభుత్వం ద్వారా వేసనాలు చెల్లించాలని, ప్రస్తుతం వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసిన విధంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కూడా ప్రభుత్వంలో విలీనం చేయాలని, పీఎఫ్ లు, ఈఎస్ఐలు కల్పించాలని కోరుతూ మంత్రి హరీశ్ రావుకు మెమోరాండం ఇచ్చామని తెలిపారు.

డబ్బులు కట్టలేక వీఆర్ఏ ఆత్మహత్యా యత్నం



చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో మృతి

నవ తెలంగాణ - దౌల్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ వివిధ శాఖలలో సర్దుబాటు చేయగా అసల్దారి వీఆర్ఏలకు మాత్రమే ప్రభుత్వం ఉద్యోగం కల్పించింది. ఓటబంది వీఆర్ఏలు ఉపాధి కోల్పోతున్నామని, ఉద్యోగం వచ్చిన వీఆర్ఏ వద్ద రూ.55 లక్షల డబ్బులు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. ఆ డబ్బులు చెల్లించే వాయిదా రావడంతో నగేష్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన దౌల్తాబాద్ మండలం దీపాయంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. దౌల్తాబాద్ పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామానికి చెందిన మస్కూరి నగేష్ గ్రామంలో వీఆర్ఏ అసలుదారునిగా ఉన్నాడు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ అసలుదారులను క్రమబద్ధీకరణ చేస్తూ వివిధ శాఖల్లోకి సర్దుబాటు చేసిన క్రమంలో మస్కూరి నగేశ్ వ్యవసాయ శాఖలో కార్యాలయంలో సబార్డినేట్‌గా ఉద్యోగం పొందాడు. గ్రామంలోని వీఆర్ఏ ఓటాబందీదారులకు రూ.55 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నాడు. డబ్బులు చెల్లించే వాయిదా ఆగస్టు 26వ తేదీన ఉన్నందున డబ్బులు సర్దుబాటు కాకపోవడంతో గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు గమనించి వైద్యం కోసం 108 వాహనంం ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మస్కూరి నగేష్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యుల చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించిన విషయం అందరికీ తెలిసిందే కాగా ఆదివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ నగేష్ మృతి చెందాడు భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

2015 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెడ్డిలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షుడు అప్పమ్మ గారి రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుబ్బాక మండల రెడ్డి జేఏసీ అధ్యక్షుడు గడీల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో మండల స్థాయి రెడ్డి బంధువులతో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు అప్పమ్మ గారి రాంరెడ్డి, ఏనుగు సంతోష్ రెడ్డి హాజరై మాట్లాడారు.ఎన్నికల మేనిఫెస్టో లో సీఎం కేసీఆర్ రెడ్డిలకు దుబ్బాక లో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ నెరవేర్చలేదని వాపోయారు. స్వరాష్ట్ర సాధనలో రెడ్డి బిడ్డలైన యాదవ రెడ్డి, విశాల్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి లు ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని పేద రెడ్డి కుటుంబాలను ఆదుకోవాలని, ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. పేదరెడ్డి బిడ్డల భవిష్యత్‌తో ఆటలడుతున్న నాయకులను రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చే నాయకులను తరిమి కొట్టేందుకు ప్రతి రెడ్డి బిడ్డ సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి అధ్యక్షులు మాధవ రెడ్డి , అమ్మన జీవన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, వర్దరెడ్డి, బాల్రెడ్డి, ఎల్లారెడ్డి, కొండే గోపాలరెడ్డి, రెడ్డి జేఏసీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో విద్యుత్ కాంతులు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో అవసరమున్న చోట విద్యుత్ కాంతుల ఏర్పాటు చేస్తామని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆరో వార్డులో కౌన్సిలర్ రజిత గౌడ్‌తో కలిసి విద్యుత్ కాంతులను ప్రారంభించారు. సంగుపల్లి బీరప్ప దేవాలయం వద్ద ప్రజల అవసరం నిమిత్తం విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆరో వార్డులో ప్రజా సమస్యల విషయంలో కౌన్సిలర్ రజిత గౌడ్ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ పరిష్కారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషితో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నట్లు చెప్పారు. కౌన్సిలర్ రజిత గౌడ్ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లు సూచనలు సలాలు పాటిస్తూ ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నానన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలోని సంగుపల్లి సంగుపల్లి గ్రామంలోని వీరప్ప గుడి వద్ద ఐమాక్స్ లైట్లు, గజ్వేల్ మున్సిపాలిటీ రూపురేఖలు మారిపోయాయన్నారు గజ్వేల్ పట్టణమే ఎటు చూసినా పచ్చని హరిత పట్టణంగా మారిందన్నారు. గజ్వేల్ అభివృద్ధికి సహకారం అందిస్తున్న మంత్రి తన్నీరు హరీష్ రావుకి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బబ్బురి రజిత, పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా, సీనియర్ నాయకులు బిరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మతిన్, స్వామి చారి, కురుమ సంఘం అధ్యక్షుడు యాదగిరి, నర్సింలు, యాదగిరి వెంకటి ఐలయ్య కనకయ్య తదితరులున్నారు

ప్రిన్సిపాల్ సాయిరెడ్డి, ఉపాధ్యాయుడు మహిపాల్‌రెడ్డి సస్పెండ్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

జూకల్ శివారులో ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సాయిరెడ్డి, ఉపాధ్యాయుడు మహిపాల్‌రెడ్డిలు విద్యార్థులను కొట్టి, కులం పేరుతో దూషించడంతోపాటు కాస్మోటిక్ ఛార్జీల్లో అవినీతికి పాల్పడ్డారని.. వెంటనే వారిని సస్పెండ్ చేయాలని గత రెండ్రోజులుగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్), ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ప్రజాసంఘాల అధ్వర్యంలో పోరాటాలు చేపట్టారు. ఈ విషయాన్ని పై అధికారుల దష్టికి బలంగా తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన అధికారులు ప్రిన్సిపాల్ సాయిరెడ్డిని, ఉపాధ్యాయుడు మహిపాల్ రెడ్డిని సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు మాట్లాడుతూ.. కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ప్రజాసంఘాల పోరాట ఫలితంగానే వారిని సస్పెండ్ చేశారన్నారు. అలాగే విద్యార్థులను సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ పోరాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీను శ్రీరాం ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కేతకిలో ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాల మధ్య ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అమత గుండంలో పాదాచరణ చేపట్టి గర్భగుడిలోని శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వరుడికి అభిషేకం, మహా మంగళహారతినీ అర్చకులు చేయించారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి.. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నామ రవి కిరణ్, రాజేందర్ సింగ్, సంగారెడ్డి, లియాకత్ అలీ, మాణిక్ యాదవ్, పాండు, పాలకమండలి సభ్యులు సంఘన్న అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంపీ, ఎమ్మెల్యే విఫలం



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజా సమస్యల పరిష్కారంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావులు పూర్తిగా విఫలమయ్యారని సౌత్ జోన్ ఎమ్మెల్యే శైలేందర్ బెల్దాలే అన్నారు. స్థానిక బసవ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న జహీరాబాద్ నియోజకవర్గం అన్ని విధాల వెనుకబడిపోయిందని విమర్శించారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్.. పార్లమెంట్లో సరైన విధంగా సమస్యలు లేవనెత్తనందు వల్లనే జహీరాబాద్‌కు డబుల్ లైన్ మంజూరు కాలేకపోయిందన్నారు. ఎవరు అడగకపో యినా జహీరాబాద్ ఆధునికరణకు రూ.20 కోట్లను తమ ప్రభుత్వం కేటాయించిందని.. పనులు కూడా కొనసాగుతున్నాయనిన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఏ ఒక్క పరిశ్రమలోనైనా జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన వారికి మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు ఉద్యోగాలు ఇప్పించారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. తమ పార్లమెంటరీ బోర్డు త్వరలోనే అభ్యర్థులను ప్రకటించనుందన్నారు. నిమ్జ్ ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా.. నేటికీ ఒక్క పరిశ్రమ కూడా ప్రారంభానికి నోచుకోలేదంటే అది కేవలం స్థానిక ఎమ్మెల్యే వైఫల్యమే అన్నారు. విమర్శించారు. మున్సిపాల్టీలో పాలకమండలి లేకపోవడంతో అవినీతి తారాస్థాయికి చేరుకున్నదని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచందర్ రాజనర్సింహా, జిల్లా స్పోక్స్‌పర్సన్ సుధీర్, నాయకులు మల్లికార్జున పాటీల్సి, జయేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథ్, సుధీర్ బండారి, వీరారెడ్డి, అడవెన్న బక్కయ్య గుప్తా, సతీష్, సోమ అనిల్, హరీష్, పడాల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ పత్రాల అందజేత



నవ తెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని గ్రామల గ్రామపంచాయతీ కార్యాదర్శులను క్రమబద్ధీకరణ చేసిన పత్రాలను రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో ఆదివారం అందజేశారు. బీడీ కార్మికురాలతో పాటు బీడీ టేకేదరలకు, వికాలంగులకు పెంచిన పింఛన్ పత్రాలను అందజేశామని ఎంపీపీ గంగాధరి సంధ్య అన్నారు. కార్యక్రమంలో యం.పి.డి.ఒ. గపూర్, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, అనిల్, భరద్వాజ, ప్రత్యూష, గోపి , వెంకటస్వామి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రఘోత్తంపల్లి, రామక్కపేట బీటీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం రఘోత్తంపల్లి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సహకారంతో రూ.1.65 కోట్లతో ఆదివారం రఘోత్తంపల్లి నుండి రామక్కపేట వరకు బీటి రోడ్ పనులు ప్రారంభం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి, అంబటి శివప్రసాద్ గౌడ్, నాగిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రంజిత్ రెడ్డి,హేమంత్ రెడ్డి, రాజి రెడ్డి, కరుణాకర్ రెడ్డి,అక్క దేవి రెడ్డి, భీమ్ రెడ్డి తదితరులు ఉన్నారు

విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



నవ తెలంగాణ రాయపోల్

మేతకు వెళ్లి ప్రమాదవశత్తు విద్యుత్ షాక్‌కు గురై ఎద్దు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం టెంకంపేట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుడు, స్థానికులు కథనం ప్రకారం... మండలంలోని టెంకంపేట గ్రామానికి చెందిన రైతు పెద్దల్లో బీరయ్య వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తుంటాడు. తనకు ఉన్న పశువులను, ఎడ్లను వ్యవసాయ పొలం వద్దను పశువుల పాకలో ఉంచడం జరుగుతుంది. ప్రతిరోజు రాగానే శనివారం రాత్రి వ్యవసాయ పోలం వద్ద పశువులపాకలో కట్టేసి ఇంటికి వచ్చాడు. ఉదయం తిరిగి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లేసరికి ఒక ఎద్దు రాత్రి పశువుల పాక నుండి తప్పించుకుని గడ్డిమేస్తూ పక్కన ఉన్న ట్రాన్ఫారంకు ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు మృతిని గమనించిన రైతు బోరున విలపించాడు. వ్యవసాయం చేయడానికి ఎడ్లు ఎంతో ముఖ్యమని అలాంటి ఒక ఎద్దు మృతి చెందడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుంది అన్నారు. సుమారు 80 వెల రూపాయల విలువ గల ఎద్దు మృతి పట్ల ఎంతో నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదుకొని రైతుకు బాసటగా నిలవాలని పేర్కొన్నారు.

సిద్దిపేటలో ఎన్నిక ఏదైనా ఏకగ్రీవం

- బీఆర్ఎస్‌కు, హరీశ్‌రావుకే మా మద్దతు
- పలు గ్రామాల ఏకగ్రీవ తీర్మానాలు



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సిద్దిపేటలో ఎన్నిక ఏదైనా ఏకగ్రీవం బీఆర్ఎస్‌కు, హరీశ్‌రావుకే మా మద్దతంటూ సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్న గుండవెల్లి, ఇరుకోడ్, కుల సంఘాల నాయకులు ఏకగ్రీవ తీర్మాన పత్రాలను మంత్రి హరీశ్‌రావుకు అందజేశారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్న గుండవెల్లి గ్రామ మత్స్య కారుల సహకార సంఘం ముదిరాజ్, ఇరుకోడ్ గ్రామ హనుమంతుపల్లి ముదిరాజ్ సంఘం, మంత్రి హరీష్ రావు కె జై కొట్టారు. గ్రామాల అభివృద్ధి చేస్తూ మా కుల సంఘాలకు నిధులు ఇచ్చిన మంత్రి హరీష్ రావు వైపే బిఆర్ఎస్ వైపే అంటూ నినాదాలు చేశారు. సిద్దిపేట ప్రజల ఆదరణ మీ ఆప్యాయత గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీహరి గౌడ్, వైస్ ఎంపీపీ యాదయ్య, సర్పంచులు రఘోంతంరెడ్డి వివిధ కుల సంఘాల పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సుకు చింతా ప్రభాకర్ కృషి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజల్లో మమేకమై.. ప్రజా శ్రేయస్సు కోసం రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ నిత్యం కృషి చేస్తున్నాడని టీపీటీయూ నాయకులు కొనియాడారు. సంగారెడ్డి పట్టణంలో చింతా ప్రభాకర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల మధ్యలో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో చింతా ప్రభాకర్ కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. టీపీటీయూ ఎల్లప్పుడూ వారి వెంట ఉండి రానున్న ఎన్నికల్లో ఉపాధ్యాయులమంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి చింతా ప్రభాకర్ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతినగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో గల ఆదివారం జరిగిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి అన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకోవాలని కోరారు. అనంతరం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మ్యాక్ సొసైటీ కాలనీలో గల దుర్గా మాత ఆల యంలో బోనాల ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ కార్పొరేటర్ పాల్గొన్నారు. వారితో ఆలయ కమిటీ అధ్యక్షుడు నరసింహ, బీఆర్ఎస్ భారతి నగర్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జిల సమావేశంలో పాల్గొన్న వరప్రసాద్ రెడ్డి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

పటాన్చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సోషల్ మీడియా ఇన్చార్జిల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సేవా సమితి చైర్మెన్ పాటిమీది జగన్మోహనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్‌కు చెందిన యువత నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా రానున్న ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమా లపై ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేలా ఆయా ఇన్‌ఛార్జిలకు జగన్మోహనరావు దిశా నిర్దేశం చేశారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను సోషల్ మీడి యాలో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, బొల్లారం మున్సిపల్ నాయకులు చెన్నా, బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి, మాజీ ఎంపీటీసీ రాజు, నర్సింహా రాజు, శేఖర్, సత్యనారాయణ, నాగి రెడ్డి, శ్రీను, వెంకట్, ధన్ రాజ్, సురేష్, కృష్ణ, మధు, సింహాచలం, రాజశేఖర్, సందీప్, సాయి, శైలేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనివర్సిటీ ప్రశంసా పత్రాలు



నవతెలంగాణ-జోగిపేట

నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేటలో యందు నిర్వహించబడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లోని అభ్యాసకుల సహాయ కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు యూనివర్సిటీ ప్రశంసా పత్రాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఓపెన్ డిగ్రీ కోఆర్డినేటర్ గోపాల్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్థాపించి 40 ఏండ్లు పూర్తయిన సంద ర్భంగా యూనివర్సిటీ వారు ఈనెల 4న విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించారన్నారు. ఈ పోటీలో జోగిపేట స్టడీ సెంటర్‌కు చెందిన స్వర్ణలత, కృష్ణ యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనబర్చారని.. అందుకుగాను వారికి శనివారం రోజున యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ సీతారామరావు చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారన్నారు. ఈ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు, జూనియర్ అసిస్టెంట్ టి.విద్యాసాగర్, బోధన, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

పెద్దలోడిలో బీఆర్ఎస్ నాయకుల సమావేశం



నవతెలంగాణ-మునిపల్లి

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో మండలంలోని పెద్దలోడి గ్రామ బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, యువత మండల అధ్యక్షుడు అనంద్ రావులు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, అశోక్, గ్రామ యువత అధ్యక్షుడు నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మొగులయ్య, ఉప సర్పంచ్ జగదీశ్వర్, బస్వరాజ్, వీరన్న, ప్రహ్లాద్, ఎంసిహెచ్ స్వామి, సుందర్ రాజ్, రాములు, రమేష్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం



నవతెలంగాణ-జహీరాబాద్

కోహీర్ మండలం వెంకటపుర్ గ్రామానికి చెందిన తాటిపల్లి సుదర్శన్, లలిత దంపతుల కుమార్తె తాటిపల్లి సుష్మిత చిట్కుల్ ఇంటర్మీడియట్‌లో విద్యనభ్యసించి.. జయశంకర్ భూపాలపల్లి లోని కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించింది. ఈ సందర్భంగా సుష్మితను మోటివేషనల్ స్పీకర్ బి.ప్రకాష్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ బృందం గునిగేరి ఏసొన్న, మేతరి రాజు, దొడ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్లను, ఆయాలను పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అంగన్వాడి టీచర్లను, ఆయాలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖేడ్ సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లు, ఆయాలను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. అలాగే వారికి ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల సమ్మె చేయడానికి కూడా సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూని యన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకుమారి, శాంతాబాయి, స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ, అనిత, బాలమణి, యాదమ్మ, స్వరూప, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లబ్దిదారులకు గొర్రెల యూనిట్లు అందజేత



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని నవాబుపేట్ గ్రామంలో గొల్ల కురుమ లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గొర్రెల 12 యూనిట్లను ఆ గ్రామ సర్పంచ్ మల్లేశం, పశువైద్యురాలు సంధ్యారాణి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఈ గొర్రెల పెంపకంతో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామచందర్, కురుమ సంఘం అధ్యక్షులు సావిత్రి, ఉప అధ్యక్షులు మల్లేశం, కార్యదర్శి జనార్ధన్, హరిబాబు, సభ్యులు శ్రీశైలం, దేవమ్మ, మల్లేశం, నర్సింలు, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్



నవతెలంగాణ-జోగిపేట

'బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించబోం.. ఖబర్దార్' అంటూ బీఎస్పీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం నాయన ఈశ్వర్ హెచ్చరించారు. అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యవర్గ సమావేశాన్ని జోగిపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం లో ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కుమార్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతున్న తరుణంలో కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, రాబోయే ఎన్నికలలో ప్రజలే వారికి బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు నటరాజ్, జిల్లా ఇంచార్జి మోహన్, అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి డా.ముప్పారంప్రకాశం, యం.డి.చాంద్ పాషా, నియోజకవర్గంలోని మండల కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణం కోసం ఏర్పాట్లు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని తాంబేలు గుట్టపై శివాలయ నిర్మాణం కోసం భూమి చదను చేసే కార్యక్రమాన్ని గ్రామస్తులు, శివ భక్తుల బృందం నిర్వహించారు. గడిచిన వారం రోజులుగా గుట్ట చదునుకు సంబంధించిన పనులను చేపట్టిన హిటాచి బృందానికి ఆదివారం రూ. 2లక్షల నగదును జిన్నారం మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డిగారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మంద రమేష్, బ్రహ్మేంద్రర్, రాజు గౌడ్, లక్ష్మణ్ గుప్తా, ప్రభాకర్, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు..

అందోల్‌లో సమరానికి సై

- వేడెక్కిన రాజకీయ వాతావరణం
- బిజీ బిజీగా ఆయా పార్టీల నాయకులు
- విస్తృతంగా పర్యటనలు, గెలుపు కోసం ప్రణాళికలు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గంలో ఎన్నికల సమరానికి నేతలు సై అంటున్నారు. చేరికలు, మార్పులు చేర్పులతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అందుకు తగట్టుగానే బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీజేపీ, బీఎస్పీలతో పాటు పలు పార్టీల నాయకులు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ, ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్‌ను మరోమారు బీఆర్ఎస్ అభ్య ర్థిగా అధిష్టానం ప్రకటించడంతో.. ఆయన ఇప్పటికే గెలుపు ప్రణాళికలు రచిస్తున్నారు. కాగా అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ.. ఎలాగైనా విజయఢంగా మోగించాలని ప్రతి పక్షాలు మాస్టర్ ప్లాన్‌లు వేస్తున్నాయి. మొత్తానికి నోటిఫికే షన్ రాకముందే.. అందోల్ నియోజకవర్గంలో ఎలక్షన్ ఫీవర్ స్టార్ట్ అయింది.

బీఆర్ఎస్ నుంచి క్రాంతి కిరణ్



రాష్ట్ర రాజకీయాల్లో 'అందోల్' నియోజకవర్గానికి ప్రత్యేక చరిత్ర ఉంది. ఇక్కడ ఏ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు నమ్ము తారు. అధికార బీఆర్ఎస్ నుంచి రెండోసారి చంటి క్రాంతి కిరణ్ ఎన్నికల బరిలో ఉన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ ఆయనకు టికెట్ ఖరారు చేయడంతో నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈసారి ఎలాగైనా గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. బీఆర్ఎస్ టికెట్లు ఆశించిన రాష్ట్ర జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు రమేష్, టీఎన్జీవో నేత వైద్యనాథ్, ఇతర నాయకులు సైలెంట్ అయి పోయారు. దీంతో క్రాంతి కిరణ్ ప్రభుత్వ పథకాలు ప్రచా రాలు, పార్టీలోకి వలసలపై దృష్టిపెట్టారు. పార్టీలోని అసమ్మ తి వాదులను తనవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

గెలుపు కోసం రాజనర్సింహ కృషి



కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఈసారి ఎలాగైనా అందోల్ సీటును గెలుచుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే గ్రామాల్లో తన అనుచరులు, కార్యకర్తలతో మీటింగులు చేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను తనవైపు మలుచుకునేందుకు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ని అసమ్మతి వాదులను చేరదీస్తున్నారు. ఇదివరకే ఆయన కూతురు త్రిష గ్రామాల్లో పర్యటించారు. అధిష్టానం అభ్యర్థిత్వలకు దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునివ్వడంతో ఆయన, కూతురు ఇద్దరు అందోల్ స్థానానికి దరఖాస్తు చేసుకున్నారు.

అందోల్‌లో సీపీఐ(ఎం) నుంచి 2018 ఎన్నికల్లో రాష్ట్ర నాయకురాలు జయలక్ష్మి పోటీ చేశారు. ఈసారి కూడా సీటపై ఒక అవగాహనకు వస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై రాష్ట్ర, జిల్లా నాయకులు, అనుబంధ సం ఘాలు ప్రతినిత్యం ప్రజలతో మమేకమై ఉంటున్నారు. ప్రజ ల సమస్యలపై పోరాటాలు చేస్తూ ఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

అందోల్ ఎమ్మెల్యేలు..

సం॥	పేరు	పార్టీ
1952	వెంకట రాజేశ్వర్ జోషి	కాంగ్రెస్
1957	బసవ మానయ్య	స్వతంత్రం
1862	ఎస్.లక్ష్మీదేవి	కాంగ్రెస్
1967	సి.రాజనరసింహ	కాంగ్రెస్
1972	సి.రాజనర్సింహ	కాంగ్రెస్
1978	సి.రాజనర్సింహ	కాంగ్రెస్
1983	హెచ్.లక్ష్మణ్ జి	కాంగ్రెస్
1985	మల్యాల రాజయ్య	టీడీపీ
1989	దామోదర్	కాంగ్రెస్
1994	మల్యాల రాజయ్య	టీడీపీ
1998	పి. బాబు మోహన్	టీడీపీ
1999	పి. బాబు మోహన్	టీడీపీ
2004	సి. దామోదర్	కాంగ్రెస్
2009	సి. దామోదర్	కాంగ్రెస్
2014	పి. బాబు మోహన్	బీఆర్ఎస్
2018	చంటి క్రాంతి కిరణ్	బీఆర్ఎస్

బీజేపీ నుంచి బాబు మోహన్..



బీజేపీ నుంచి దాదాపుగా మాజీ మంత్రి బాబు మోహన్‌కు టికెట్ ఖరారు అయింది. ఆయన కూడా ఆయా సమావే శాలు నిర్వహిస్తూ క్యాడర్‌ను పెంచే ప్రయ త్నం చేస్తున్నారు. కాగా ఓ వర్గం ఆయ నకు దూరంగా ఉంటున్నది. ఈ అసమ్మతి నేతలను కలుపు కుని ఎలా ముందుకెళ్తారో వేచి చూడాలి.



2 లక్షలకు పైగా ఓటర్లు..

మండలం	ఓటర్లసంఖ్య	మండలం	ఓటర్లసంఖ్య
అందోల్	40173	పుల్కల్	35000
అల్లాదుర్గం	22000	రాయికోడ్	27000
రేగోడు	1550	మునిపల్లి	29000
టేక్మాల్	25000	వట్పల్లి	21000

బీఎస్పీ నుంచి అందోల్ మండలం డాకుర్ వాసి ముప్పారం ప్రకాష్ బరిలో ఉండనున్నారు. ఈసారి ఎన్నికల్లో అన్ని పార్టీలు సీరియస్ గా తీసుకుంటున్నాయి.

అతిపెద్ద నియోజకవర్గం అందోల్..

నియోజకవర్గంలో అందోల్, పుల్కల్, మునిప ల్లి, రాయికోడ్, రేగోడు, చౌటకూర్, వట్టిపల్లి, అల్లాదుర్గం, టేక్మాల్ (9మండలాలు), అందోల్-జోగిపేట మున్సిపాల్టీ ఉన్నది.

అందోల్ నియోజకవర్గంలో గతం నుంచి ఆయా పార్టీలు తమ బలాబలాలను నిరూపించుకుంటూ వస్తున్నాయి. నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి కాంగ్రెస్ 9సార్లు, టీడీపీ 4 సార్లు, రెండుసార్లు బీఆర్ఎస్ అధికారాన్ని చేపట్టాయి. ఈసారి ఎన్నికలను ఆయా పార్టీలు సీరియస్‌గా తీసుకుంటున్నాయి. ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు మొదలపెట్టారు. ఆయా పార్టీల్లో ఉన్న అసంతృ ప్తులను తమవైపు తిప్పుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా పార్టీలలో చేరికలు కూడా ఊపొందుకుంటున్నాయి.

ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టండి

- ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించండి
- సోషల్ మీడియా వేదికల్లో ప్రభుత్వ ప్రగతిని వివరించండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టీఎస్‌టీఎస్‌సీ చైర్మెన్ పాటిమీద జగన్మోహన్ రావు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు ఎండగట్టాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో బీఆర్ఎస్ పటాన్ చెరు నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా వర్క్ షాప్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో పాటు తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ చైర్మెన్ పాటిమీది జగన్మోహన్ రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఫోన్ వినియోగం పెరిగిన ప్రస్తుత సమాజంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు అతి తక్కువ సమయంలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రతిపక్షాలు చేపడుతున్న దుష్ప్రచారాలను సోషల్ మీడియా ద్వారానే తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు సోషల్ మీడియాను వాడుతున్నారని, ఇందుకు అనుగుణంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారన్నారు.టీఎస్టీఎస్ చైర్మన్ జగన్మోహన్ రావు మాటాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయక త్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతి గడపలో సంక్షేమం ప్రతి ఇంటి ముంగిట అభివృద్ధి చేపడుతూ సంక్షేమ రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. ఈ నేపథ్యంలో చేపడుతున్న ప్రతి పనిని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవాయాల్సిన గురుతుర బాధ్యత సోషల్ మీడియా కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు సోషల్ మీడియా ఖాతాలు ఆక్టివేట్ చేసుకొని, పటాన్ చెరు నియో జకవర్గంలో చేపడుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమం సంక్షేమ పథకాన్ని గడపగడపకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించుకో వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు, అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటాం



నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలు, అభిమానులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని ఎవరూ కూడా అధైర్య పడొద్దని బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం అన్నారు. జహీరాబాద్ మండ లంలోని బూచనెల్లి గ్రామంలో టీం నరోత్తం సభ్యులు మెటల్ కుంట శ్రీనివాస్ సోదరుడు రాజు అనారోగ్యంతో మృతి చెందా రు. అలాగే మొగుడంపల్లి మండలం ధనాసిరి గ్రామానికి చెందిన యస్.మధుసుధన్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెల్సుకున్న వై.నరోత్తం ఆదివారం మృతుల ఇంటకెళ్లి.. వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మృతదేహలకు నివాళ్లర్పించారు. ఆయనతోపాటు మహ్మద్ షరీఫ్, టీం నరోత్తమన్న అధ్యక్షులు సునీల్ కుమార్, యస్.జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్, అధికారులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రారెడ్డినగర్ కాలనీలోని కమ్యూనిటీ భవనం వద్ద అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నేడు విచ్చేయనున్నారు. అందులో భాగంగా కార్పొరేటర్ పుష్ప నగేష్, ఉప కమిషనర్ సురేష్ మరియు వివిధ శాఖల అధికారులు శంకుస్థాపన స్థలాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రూ65 లక్షలతో సీసీరోడ్లు, రోడ్డు వెడల్పు కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి విచ్చేయనున్నారన్నారు. ప్రజల రాకపోకలకు సులభతరంగా ఉండేవిధంగా రహదారులను విస్తరిస్తున్నామన్నారు. కాలనీ వాసుల కోరిక మీదకు అంచలంచలుగా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు, రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగించడం జరుగుతున్నదన్నారు. రామచంద్రాపురం డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు అధికారుల సహాయ సహకారాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జగన్నాథ్‌రెడ్డి, కోశాధికారి వాసుదేవ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముదిరాజుల సమస్యలపై సీఎం కేసీఆర్ స్పందించాలి

- హక్కులు నెరవేర్చేందుకు ప్రభుత్వం దిగి రావాలి
- రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యులు నారాయణ



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజు కులస్తుల సమస్యలపై సీఎం కేసీఆర్ వెంటనే స్పందించాలని, ముదిరాజులకు తగిన న్యాయం చేయాలని రాష్ట్ర ముదిరాజు మహ సభ పొలి ట్ బ్యూరో సభ్యులు బి. నారా యణ ముదిరాజ్ డిమాండ్ చేశారు. జోగిపే టలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1920లో ముదిరాజ్ సంఘాన్ని కృష్ణస్వామి ముదిరాజ్ స్థాపించారన్నారు. కానీ నేటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయపరంగా ముదిరాజులు ఎదగలేకపోతున్నార న్నారు. తెలంగాణ సాధనలో 65 మంది ముదిరాజులు ప్రాణాలు కోల్పోయారన్నారు. అయినప్పటికీ ముదిరాజ్‌లకు రాజకీయంగా కూడా ప్రాధాన్యత కల్పించలేకపోతున్నారన్నారు. ముదిరాజులను డి గ్రూప్ నుంచి ఏ గ్రూపులోకి మార్చాలన్నారు. ఇందుకు సంబంధించి జీవో జారీ అయినప్పటికీ.. ఇప్పటివరకు అమలు కాలేక పోయిందన్నారు. ముదిరాజు నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిసి కమిషన్‌లో పెండింగ్ రిపోర్టును సుప్రీంకోర్టుకు పంపితే యావత్ రాష్ట్ర ముదిరాజులు మీకు అండగా ఉంటారన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో ముదిరాజ్ సామూహిక భవన నిర్మాణాలు చేపట్టాలన్నారు. చేపల వృత్తి చేస్తున్న మత్స్యకారులకు వయస్సుతో నిమిత్తం లేకుండా పెన్షన్లు మంజూరు చేయ వాలని, గృహలక్ష్మి పథకంలో నిరుపేద ముదిరాజులకు ప్రత్యే కంగా కేటాయించాలన్నారు. నిరుపేదలకు భూములు పం చాలని, వారికి రైతు బీమా వర్తింపజేయాలన్నారు. ప్రతీ మం డల కేంద్రంలో ముదిరాజ్ జర్నలిస్టులకు ఇళ్ల సలాలు మం జూరు చేయాలన్నారు. అర్హత ఉండి సామాజిక సేవలో ఉన్న రాజకీయ అనుభవజ్ఞులకు శాసనసభలో, శాసనమండలిలో, కార్పొరేషన్ స్థాయిలో పదవులను ఇవ్వాలని కోరారు. ముదిరాజ్ కులస్తులు ఏమైనా సలహాలు, సూచనల కోసం 8247262870 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

గెలుపే లక్ష్యంగా పనిచేయాలని లక్నో బీజేపీ ఎమ్మెల్సీ అవనీష్ సింగ్ పటేల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ప్రవాస్ యోజనలో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని హైదరాబాద్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు అధ్వర్యంలో బూత్ యువ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో అసెంబ్లీ ప్రవాస్ యోజన ఇన్‌ఛార్జి, లక్నో ఎమ్మెల్సీ అవనీష్ సింగ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నకలలో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో 1500 పైగా పలుగొన్నారు. అనంతరం సంగారెడ్డి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్పండే, ఎం.విష్ణు వర్ధన్ రెడ్డి,కొండాపూర్ జగన్ , కొవ్వుర్ సంగన్న, శివరాజ్ పాటిల్, ఆరుణ, హనుమంత్ రెడ్డి, సత్యనారాయణ, నర్సింహ రెడ్డి, రవి శంకర్, ఆకుల సాయి, పాపయ్య, శ్రీనివాస్, అంబా దాస్ భారీగా పలువురు నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లింది



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్రంలో అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, రానున్నది బీజేపీ ప్రభుత్వమే అని కర్ణాటక బస్వకళ్యాణ్ ఎమ్మెల్యే శరణు సలగార అన్నారు. నారాయణఖేడ్‌లో గత వారం రోజులుగా సాగిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన ముగింపు సందర్భంగా నగరంలో ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికర ప్రతినిధి జెనవాడే సంగప్ప ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువకులు పార్టీలో చేరారు. అనంతరం శరణు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కుటుంబ పాలనతో ప్రజలు విసిగి పోయారన్నారు. ఇంకో రెండు వారాల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, ఆ తర్వాత వాళ్ల పని ఖతం అని సంగప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి, డా.రవికుమార్, రజినీకాంత్, నగేష్ యాదవ్, మారుతిరెడ్డి, వివిధ జిల్లాల మండలాధ్యక్షులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమావేశం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993- 94 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు స్థానికంగా ఉన్న ఉజ్వల జూనియర్ కళాశాలలో 'పూర్వ విద్యార్థుల సమావేశం'ను ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో 1993- 94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పట్నం సురేష్, కోశాధికారిగా గారెల విజయకుమార్, గౌరవ అధ్యక్షులుగా పట్లూరి వీరేశలింగం, ఉపాధ్యక్షులుగా పనేష్, ఎజాస్, శివకుమార్, ప్రసాద్‌తోపాటు సెక్రటరీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షులు పోల శ్రీనివాస్ మాట్లాడుతూ.. సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేయాలన్నారు. కాగా త్వరలోనే 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనాన్ని నిర్వహిస్తామన్నారు.



ముమ్మురంగా ఓటర్ల నమోదు ప్రక్రియ

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎన్నికల కమిషన్ ఆదేశాలతో మండలంలోని 62 పోలింగ్ బూత్ కేంద్రాల్లో ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్ ముమ్మురంగా సాగుతున్నదని న్యాల్కల్ ఇన్‌చార్జ్ తహసిల్దార్ రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్ కు మంచి స్పందన ఉన్నదని.. 183 మంది కొత్తగా ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అనంతరం ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ దుర్గయ్య, అధికారులు లాలొసింగ్, పోలింగ్ బూత్ అధికారులు ఉన్నారు.

గీతమ్‌లో ఉత్సాహంగా, ఉల్లాసంగా 'ఫ్రెషర్స్ డే'



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని స్కూల్ ఆఫ్ బిజినెస్, స్కూల్ ఆఫ్ సైన్స్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు ఆదివారం 'ఫ్రెషర్స్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించి.. జూనియర్ విద్యార్థులను సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంగీత, నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్లాసికల్, బాలీవుడ్, పాశ్చాత్య నృత్యాలు, గానం, స్కిట్లు, ర్యాంప్ వాక్లను ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను వెలికితీయడమే గాక, సీనియర్ ల, జూనియర్‌ల పరిచయాలు పెరగడానికి దోహదపడ్డారు.గీతం ప్రాంగణమంతా విద్యార్థుల కేరింతలు, సంగీత హోరుతో ఆకర్షణీయమైన అలంకరణలో నిండిపోయింది. పార్టీలో భాగంగా మధ్యాహ్నం రుచికమైన భోజనాన్ని విద్యార్థులు ఆస్వాదించారు. గీతం యాజమాన్య ప్రతినిధులు ఫ్రెషర్లను స్వాగతించి, గీతమ్ ఉన్న వనరులను వినియోగించుకుని తమ లక్ష్యాలను సాధించుకోవాలని, ఏకాగ్రత, కఠోర సాధనలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు.

ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-నర్సాపూర్ : ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో గతంలో ఒకే పేరు మీద డబల్ పేర్లు ఉంటే వాటిని తొలగించాలని ఒకరి ఫోటో వద్ద మరొకరి పేరు ఉన్నట్లయితే వాటిని కూడా తొలగించాలన్నారు. ఎవరైనా చనిపోయిన వారు ఉంటే వారి పేర్లను జాబితాలో నుంచి తొలగించాలని బీఎల్‌వోలకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించి భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహసీల్దార్ కమలాద్రి, సీనియర్ అసిస్టెంట్ ఎలక్షన్ నాగరాజ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మెదక్ 3 నవతెలంగాణ
సోమవారం 28 ఆగస్టు 2023

తూప్రాన్ గీతా కళాశాలలో 'ఫ్రెషర్స్ డే' వేడుకలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్ పట్టణంలోని గీతా జూనియర్ కళాశాలలో 'ఫ్రెషర్స్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి యం.సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమని, ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రణాళికాబద్ధమైన చదువు అవసరమన్నారు. కష్టపడి చదివితే తప్పక గమ్యం చేరుకోవచ్చని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్, డైరెక్టర్, మున్సిపల్ కౌన్సిలర్ కె.నారాయణ గుప్త, యం.వి కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ రాజు, ఉపన్యాసకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మెదక్ సభతో బీఆర్ఎస్‌లో జోష్

- పద్మా దేవేందర్ రెడ్డి గెలుపు ఖాయమంటున్న బీఆర్ఎస్ శ్రేణులు
- కాంగ్రెస్ అభ్యర్థి కాంటారెడ్డి తిరుపతి రెడ్డి విజయం ఖాయమంటున్న కాంగ్రెస్ శ్రేణులు
- బీసీలంతా ఏకమైతే బీజేపీదే, విజయం అంటున్న బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ-నిజాంపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి లీస్టులోనే 115 మంది అభ్యర్థులను ప్రకటించడంతో అదేవిధంగా మెదక్ లో జరిగిన ప్రగతి నివేదిక సభ తో నిజాంపేట మండలంలోని గ్రామాలలోని, బీఆర్ఎస్ శ్రేణుల్లో అధిక జోష్ కనిపిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి విజయం ఖాయమని కార్యకర్తలు దీమా వ్యక్తం చేస్తున్నారు. నిజాంపేట మండలంలోని గ్రామాలకు కొండపోచమ్మ ద్వారా కాళేశ్వరం నీటిని తేవడంలో పూర్తిగా సఫలీకృతమయ్యామని రైతు రుణమాఫీ కూడా చేయడం బీసీలకు బీసీ బందు ఇవ్వడం జరిగినదని అందుకే పద్మాదేవేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని దీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు నీటితో ఇబ్బంది పడ్డ నిజాంపేట మండలం నేడు ఎండాకాలంలో కూడా చెరువులను నింపుకుంటున్నామని బీఆర్ఎస్ నాయకుల వాదన. కానీ ప్రతిపక్ష పార్టీలు మాత్రం ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఓటమి తప్పదని ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. నిజాంపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు భూమి పూజ చేసి పనులు మొదలు పెట్టలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకమే రద్దు చేయడం జరిగిందని ఆరోపిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కట్టిస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చిందని మంజూరు కూడా చేయించలేకపోయారని అదేవిధంగా ఏ గ్రామానికి వెళ్లిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అయోమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు

కాంగ్రెస్‌లో మాత్రం టికెట్లు ఎవరికి ఇస్తారో ఏమో తెలియని పరిస్థితిలో పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డికి టికెట్ వస్తుందని, వైశ్యుల కోట నుంచి తనకే టికెట్ వస్తుందంటూ పీసీసీ జనరల్ సెక్రెటరీ మ్యాడం బాలకృష్ణ ప్రచారం చేసుకుంటున్నారు. ముగ్గురిలో ఎవరికి కాంగ్రెస్ టికెట్ వస్తుందోనని మండలంలో చర్చించుకుంటున్నారు. కంటారెడ్డి తిరుపతిరెడ్డి గత మూడు సంవత్సరాల నుంచి మండలంలోని గ్రామాలలోని పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందిస్తూ పేదింటి ఆడపిల్లలకు పుస్తె మట్టెలు అందజేస్తున్నారని ప్రజల మన్ననలు ఆయనకే ఉన్నాయని కంటారెడ్డి వర్గం దీమా వ్యక్తం చేస్తున్నారు. కంటారెడ్డి తిరుపతిరెడ్డికి టిక్కెట్టు రాదని ఆయన దేవేందర్ రెడ్డికి సన్నిహితంగా ఉంటాడని ప్రభుత్వ నుంచి వచ్చే కాంట్రాక్టర్ పనులన్నీ ఆయననే చేస్తాడని మేడం బాలకృష్ణ వర్గం ఆరోపిస్తున్నారు . కంటారెడ్డి తిరుపతి రెడ్డికి టికెట్ ఇచ్చినట్లయితే పద్మా దేవేందర్ రెడ్డి సునాయాసంగా గెలుస్తుందని కాంగ్రెస్ లోని ఒక వర్గం చర్చించుకుంటున్నది.

బీసీలు ఏకమైతే బీజేపీదే విజయం

మెదక్ నియోజకవర్గం నుంచి బీజేపీలో ఎవరికి టికెట్లు ఇస్తారో తెలియని అయోమయ పరిస్థితి ఉన్నది. ఒకవేళ బీసీలకు టిక్కెట్టు కేటాయించినట్లయితే జెడ్పీటీసీ వంజ విజయ్ కుమార్‌కే దక్కుతుందని, ఈటెల రాజేందర్ ద్వారా టికెట్ వస్తుందని జెడ్పీటీసీ ధీమాగా ఉన్నారు. మెదక్ నియోజకవర్గంలో అత్యధికంగా బీసీ కులాలు ఉన్నందున బీసీలు అంతా ఏకమైతే మాత్రం బీజేపీదే విజయమంటూ బీజేపీ శ్రేణులు ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ నిజాంపేట మండలంలో రాజకీయాలు మాత్రం రసవత్తరంగా సాగుతున్నాయి.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పెద్ద శంకరంపేటలోని 40 కుటుంబాలకు చెందిన మైనార్టీ నాయకులు డిఫీటెడ్ వార్డ్ సభ్యులు రఫిక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు మురళి పంతులు, సీనియర్ నాయకులు విగ్రహం వేణుగోపాల్ గౌడ్, రంగరి సంతోష్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, బోండ్ల దత్తు, మండల మైనారిటీ నాయకులు సలీం, బిఆర్ఎస్ నాయకులు పున్నయ్య, నారాయణ పార్టీలో చేరిన మైనార్టీ నాయకులు గాజుల బుజ్జి, గాజుల శఫీ, బుక్క షఫీ, షఫీద్దీన్, సదర్ యాదవ్, ఖాదర్, ఇబ్రహీం, అహ్మద్ హుస్సేన్, అస్లాం, రహీం, ఫయాజ్, అంజద్, గాజుల సాజిద్, గాజుల జావిద్, నజాం, అబ్బు, బాబా, ముల్తానీ, తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడ పోటీలలో బహుమతులు ప్రధానం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో జడ్పీటీసీ వంజా విజయ్ కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులను అందజేశారు. సర్పంచ్ నరసింహ రెడ్డి, రామాయంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు శంకర్ గౌడ్, నిజాంపేట మండల బీజేపీ అధ్యక్షులు చంద్రశేఖర్‌లు బహుమతులను అందజేశారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కొండాపూర్ గ్రామానికి చెందిన టీం ప్రథమ స్థానంలో నిలువగా వారికి విన్నర్ కప్‌తో పాటు రూ.15 వేల నగదును అందజేశారు. అదే విధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం రౌజ్య తండాకు రన్నర్ కప్‌తో పాటు రూ 8 వేల ప్రైజ్ మనీని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, రామాయంపేట టౌన్ అధ్యక్షుడు శంకర్ గౌడ్‌లు మాట్లాడుతూ ఆరోగ్యం కాపాడుకోవడానికి ఆటలు దోహదపడుతాయన్నారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు సహకరించిన జడ్పీటీసీ విజయ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చల్మేడ కబడ్డీ క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి రూ.5 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరేష్, జాల పోచయ్య, లింగం, రాజు, లింగం, నరేష్, ఆర్గనైజర్లు బొమ్మేన శ్రీనివాస్, నాళం స్వామి గౌడ్, బుడాల మహేష్, మంగిలిపల్లి రాజు, వంశీ గౌడ్, శేఖర్, బొమ్మేన శ్రీనివాస్, కోచ్‌లు రమేష్, లింగం, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఉమ్ల నాయక్, టీచర్ మన్నే గోపాల్ పాల్గొన్నారు.


ముదిరాజుల ఐక్యత కోసం కృషి

ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్



నవతెలంగాణ-పాపన్నపేట : ముదిరాజ్ ఐక్యత, బలోపేతం కోసం కృషి చేయడమే లక్ష్యంగా గ్రామాల్లో యువజన కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్, మండల యువజన సంఘం అధ్యక్షులు పుట్టి కిరణ్ ముదిరాజ్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిది లోని బాచారం, సీతానగరం గ్రామాల్లో పాపన్నపేట మండల ముదిరాజ్ సంఘం సౌజన్యంతో మండల యువజన కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ముదిరాజ్ యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల యువజన సంఘం అధ్యక్షులు పుట్టి కిరణ్ ముదిరాజ్ వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కుల పెద్దలకు యువజన సంఘం తరపున శాలువాతో సత్కరించడం జరిగింది. బాచారం ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులుగా గౌరగారి అల్లమయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పోలీసు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా కర్రెల కృష్ణ , కోశాధికారిగా జానకి శ్యామ్, కార్యదర్శిగా రావుగారి లక్ష్మీనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, సీతానగరం యువజన సంఘం గ్రామ అధ్యక్షులుగా భూమన్నోల్ల మల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా అంతనోల్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా పోచమ్మరాళ్ల వేణు, కోశాధికారిగా భూమన్నోల్ల వెంకటేశం, కార్యదర్శిగా పోచమ్మరాల బేతయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాచారం సర్పంచ్ వెంకట్ రాములు ముదిరాజ్, సీతానగరం సర్పంచ్ పోలీసు ఆశయ్య, మాజీ ఎంపీపీ పవిత్ర దుర్గయ్య, బాచారం ఎంపీటీసీ గణేశ్, అబ్లాపూర్ గ్రామ అధ్యక్షులు సిద్ధిరాములు, గాజుల గూడెం గ్రామ అధ్యక్షులు మల్లేష్, ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జెట్టిగారి కృష్ణ, ముదిరాజ్ యువజన సంఘం ఉపాధ్యక్షులు నీరుడి మల్లేష్ ముదిరాజ్, గణేష్, ప్రధాన కార్యదర్శులు కర్రెల వెంకటేశం, చామంతుల కిరణ్, కార్యదర్శులు రొడ్డ రాజు, పోల్కంపేట లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని మహర్షి దయానంద గురు కులంలో చదువుకున్న 1999-2000 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలుసుకుని ఆత్మీయ పలకరింపుల మధ్య, కలిసి గడిపిన సమయాన్ని, అప్పటి మధుర క్షణాలని నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం పాల్గొన్న ప్రతి విద్యార్థికి తమ సమ్మేళన జ్ఞాపకార్థంగా ఉపాధ్యాయుల చేత మేమొంటోలను అందజేశారు. ఈ సమావేశంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయుడు పండిత్ జీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు సత్యం, బాలరాజు, గోపి, శివ శంకర్ విద్యార్థులు శ్రీకాంత్ రెడ్డి, కుమార్ స్వామి, రజిత, విఘ్నేశ్వరి, గంగమని, బాలాజీ, రాఘవేందర్, సంపత్ రెడ్డి వెంకటేశంతో పాటు మరో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులలో మృతి చెందిన వారికి సంతాపం తెలియ జేశారు. రెండు సంవత్సరాలలో పదవ తరగతి చదివి 25 సంవత్సరాలు పూర్తి అయ్యే సందర్భంగా మళ్ళీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, అట్టి సమావేశంలో అందరూ కుటుంబాలతో సహా పాల్గొనాలని నిర్ణయించారు.

సామూహిక కుంకుమార్చన చేసిన మహిళలు



నవతెలంగాణ పెద్ద శంకరంపేట్

శ్రావణమాసం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని ఆర్యవైశ్య భవనంలో మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆదివారం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పూజారి రాయల కృష్ణ శర్మ వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణల మధ్య వాటిని ఆచరిస్తూ మహిళలు సామూహికంగా అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దశంకరంపేట వైస్ ఎంపీపీ కన్నయ్యగారి లక్ష్మి మండల ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకం

- మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-కొల్చారం

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమని ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం మండలంలోని పోతంశెట్టిపల్లి లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటేసే హక్కు భారత ప్రభుత్వం కల్పించిందన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అలాగే సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఊరూరా ఓటర్ల నమోదు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా ఒకే కుటుంబంలోని ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేవిధంగా, తప్పులు లేని ఓటర్ జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ నెల 21న విడుదల చేసిన ఓటరు ముసాయిదా జాబితాతో ప్రతి గ్రామంలో పోలింగ్ స్టేషన్ వద్ద బిఎల్వోలు సిద్ధంగా ఉంటారని సూచించారు. ఓటర్ లీస్టులో తమ పేర్లను చెక్ చేసుకోవాలని, పేర్లు లేకుంటే కొత్త ఓటర్లు నమోదు కోసం బిఎల్ఓకు అక్కడే ఫారం 6 నింపి దరఖాస్తు అందజేయాలన్నారు. అదేవిధంగా మార్పులు చేర్పులు ఉంటే ఫారం 8 ను తీసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరణించిన వారి పేర్లను తొలగించడానిక, ఫారం 7 ను ఉపయోగించాలన్నారు. నూతన ఓటర్ గుర్తింపు కార్డు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా హెూమ్ డెలివరీ అవుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో యువతలో చైతన్యం నింపేందుకు భారత ఎన్నికల సంఘం అనేక ప్రత్యేకకార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గఫ్ఫార్, ఆర్ఐ ప్రభాకర్, ఏఈఆర్ వో లు, బిఎల్ఓ లు, సూపర్వైజర్లు, ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-పెద్దశంకరంపేట



పెద్దశంకరంపేట మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను నారాయణ ఖేడ్ ఆర్‌డీఓ వెంకటేశ్వర్లు ఆదివారం పరిచలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రతి గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమంలో ఓటర్లు పాల్గొనేలా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవగాహనా కల్పించాలన్నారు. 18 సవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరు లీస్టులో తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. మృతి చెందిన వారి పేర్లు తాగించి కొత్త ఓటర్లను చేర్పించాలన్నారు. మండలంలో 133 , 136 చిలపల్లిలోని 129, 130 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో పేట తహసీల్దార్ గ్రిసు బాయి, ఆర్ఐ శరణప్ప, తహసీల్దార్ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రెండో రోజు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల పరిధిలోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో పోలింగ్ స్టేషన్లో వెల్దుర్తి హస్తల్పూర్ నెల్లూరు పెద్దాపూర్ ఆరెగూడెం గ్రామపంచాయతీలో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటర్ జాబితాను తహసీల్దార్ తులసి రామ్ ఆర్‌ఐతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఓటర్ నమోదు ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. బీఎల్‌వోలు బాధ్యతయుతంగా పనిచేసి ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేసే బాధ్యత మీపై ఉందన్నారు. ఆర్ఐ జయభారత్ రెడ్డి బి ఎల్‌వోలు ఉన్నారు.

నవతెలంగాణ-చేగుంట

ప్రతి గ్రామంలో యువతీ, యువకులు ఓటర్ దరఖాస్తు చేసుకోవాలని, దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ గియా సున్నీసాబేగం అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో ఆదివారం వివిధ పోలింగ్ బూతులను స్థానిక ఆర్ఐ యాదగిరి యాదవ్‌తో కలిసి సందర్శించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్‌తో కలిసి





బీఎల్ఓ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును కలిగి ఉండాలన్నారు. ఓటు అంటే ఆయుధమని, దాన్ని బానిస చేయకూడదని, చదువుకున్న ప్రతి యువతీ, యువకుడు అవగాహన కలిగి ఉండి, వారి కుటుంబ సభ్యులకు ఓటుపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, ఎంపిటిసి ఐత వెంకటలక్ష్మి, ఎర్ర యాదగిరి, డైరెక్టర్ సిద్ధిరాములు, రఘురాములు, కోఆప్షన్ సభ్యులు రవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్



ఓటును పండగలగా నమోదు చేసుకోవాలని అందోల్ ఆర్డీవో పాండు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాదూలుర్ గ్రామంలో ఆయన గ్రామస్తులకు ఓటర్ నమోదు చేసుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పవర్ఫుల్ అని ఓటు దారని ప్రభుత్వాలను మార్చవచ్చని తనకు నచ్చిన నాయకులను ఎన్నుకోవచ్చు అని ఆయన అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న ప్రతి 18, సంవత్సరాలు నిండిన వ్యక్తులు పామ్6 ద్వారా యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొవాలని, ఫామ్ 7 ద్వారా మరణించిన వ్యక్తి వివరాలు వెసులుబాటు, ఫామ్ 8 ద్వారా ఓటర్ పేరు తప్పులు సరిచూసుకోనే విలుటుందని గ్రామస్తులకు తెలిపారు ఈకార్యక్రమంలో ఆర్ఐ శ్రీకాంత్, బి ఎల్ ఓ తదితరులు ఉన్నారు.

చరిత్ర సృష్టించిన కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్

- మెదక్‌లో కాంగ్రెస్ నేతల సంబరాలు
- అంబేద్కర్, మల్లిఖార్జున ఖర్గే ఫోటోలకు పాలాభిషకం
- కాంగ్రెస్ ఘనతను చాటిచెప్పిన పీసీసీ నేతలు చౌదరి సుప్రభాత రావు, మ్యాడం బాలకృష్ణ



నవతెలంగాణ-మెదక్

అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చేవెళ్లలోని ప్రజా గర్జన సభలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చరిత్ర సృష్టించిందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు చౌదరి సుప్రభాత రావు, మ్యాడం బాలకృష్ణ కొనియాడారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, మూడవత్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ స్వాగతిస్తూ అంబేద్కర్, మల్లికార్జున ఖర్గే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన పీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాతారావు, మ్యాడం బాలకృష్ణ మాట్లాడారు. దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులతో పాటు సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందని వ్యాఖ్యానించారు. దళితులు గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఇస్తే సీఎం కేసీఆర్ కుటుంబం వాటిని లాక్కునే కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని విమర్శించారు. సంక్షేమ పథకాల ఆలోచన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి కలిగితే దానిని అమలుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. కాంగ్రెస్ ద్వారానే ఎస్సీ, ఎస్టీల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హఫీజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు, యువజన, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లు చారిత్రాత్మకమైనవన్నారు. ప్రతి అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇక ఊరురా ప్రచారం చేపడతామని ప్రకటించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త డిక్లరేషన్లను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ పథకాలను గ్రామాల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకుంటామని ఎస్సీ, ఎస్టీ సెల్ జిల్లా బాధ్యులు జంగర్ల గోవర్ధన్, మూడవత్ అశోక్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ గొండ స్వామి, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, నాగిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, చిన్న శంకరంపేట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడ మల్లేశం, చిన్న శంకరంపేట్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవిచంద్ నాయక్, రామాయంపేట ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందర్ నాయక్, మెదక్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, రామాయంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగేందర్, శ్రీనివాస్, సంజీవ్, శాంతి కుమార్, పెంట్య నాయక్, సంజీవ్, మల్లేష్, శేఖర్, మోహన్, రాంచంద్రం, పవన్ కళ్యాణ్, విశాల్, నితిన్ రాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్దాలకోరు

- తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన క్రైమ్ రేట్
- తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు
- క్రైమ్‌ను అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే నాణెం లాంటివి
- ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే రాజేశ్వర్ సింగ్



నవ తెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్దాలకోరు అని ఉత్తరప్రదేశ్ లక్నో జిల్లా సరోజ్ నగర్ ఎమ్మెల్యే రాజేశ్వర్ సింగ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర పిలుపుమేరకు ఎమ్మెల్యే రాజేశ్వర్ సింగ్ గత వారం రోజులుగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో పలు మండలాల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వివిధ సమస్యలపై నాయకులతో ప్రజలతో చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని ఆదివారం నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మహిళలకు, చిన్నపిల్లలకు, వృద్ధులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంత క్రైమ్ రేట్ కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా సక్రమంగా అమలుపరచలేదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని, అతి త్వరలో కేసీఆర్‌కు చరమగీతం పాడడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, పాఠశాలలో మూత్రశాలలు, తరగతి గదులు దీనస్థితిలో ఉన్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పేపర్ లీకేజీల పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు రైతుల పంటలు పూర్తిగా నష్టపోయాని వారికి ఎలాంటి పంట నష్టపరిహారం ఇవ్వలేరని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో ఎక్కడ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయలేరని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ లు రెండు ఒకే నాణెం లాంటివని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో 12 లక్షల మందికి ఉజ్వల గ్యాస్ ఉచితంగా పంపిణీ చేశామని ముద్ర లోనులో రెండున్నర లక్షల మందికి లోన్ అవకాశం కల్పించామని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో డబల్ ఇంజన్ సర్కార్ వస్తుందని దీనికి ప్రజల ఆశీర్వాదం ఉండాలన్నారు .నర్సాపూర్ నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజేశ్వర్ సింగ్‌తో కలిసి బీజేపీ నాయకులు నర్సాపూర్‌లో భారీ మహా బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్ యాదవ్, అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, నాయకులు చిన్న రమేష్ గౌడ్, బుచ్చేస్ యాదవ్, యాదగిరి, ప్రసాద్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ నాయకులు బాలరాజ్, గుండం శంకర్, పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తాం

టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

సొంత స్థలంలో ఇల్లు కట్టుకునే వారికి రూ.5 లక్షలు ఇస్తామని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం వడియారం తన స్వగృహంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. చిటోజు పల్లి, భీమ్రావుపల్లి, వడియారం గ్రామాల నుంచి వివిధ పార్టీల వారు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పాలన ముఖ్యమంత్రి దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని, మూడు ఎకరాల భూమిని ఇస్తానని, ఇవి పూర్తి కాక ముందుకే దళిత బంధు పథకం దళితులను మభ్యపెడుతున్నారన్నారు. చేగుంట మండలంలో ఏ గ్రామానికి దళిత బంధు రాలేదని, కొన్ని ఏరియాలో ఇచ్చినా ఎమ్మెల్యే సర్పంచుల అనుచరులకు 20% కమిషన్ తీసుకొని ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పాలనలో 9 గంటల ఉచిత కరెంటు రైతులకు ఇచ్చామని, లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. కేజీ టు పీజీ కొత్త స్కూల్ నిర్మాణం చేసి ఉచిత విద్యను ఎక్కడ అందించారని ఎద్దేవ చేశారు. డబల్ బెడ్ రూమ్ కట్టిన ఊర్లలో ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లలు ఇచ్చామన్నారు. తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. ప్రతి కార్యకర్త గ్రామాలలోకి వెళ్లి గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి పనులు, ప్రస్తుత బీఆర్ఎస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి 10 సంవత్సరాలు ఎంపీగా ఉండి దుబ్బాక నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశాడని, ఎమ్మెల్యేగా పోటీ చేసి ఏమి చేస్తారని ప్రశ్నించారు. దుబ్బాక నియోజకవర్గం ఎన్నికల్లో తప్పకుండా బరిలో ఉంటున్నానని, అన్ని గ్రామాలను పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెంటారెడ్డి, మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మైనుద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని శ్రీకాంత్, మహిళా నాయకులు శోభ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీకి తరలిన బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ- కొల్చారం

నర్సాపూర్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించే బీజేపీ భారీ బైక్ ర్యాలీ కార్యక్రమానికి కొల్చారం మండలం నుంచి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండల అధ్యక్షులు పాతూరు దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పైతర తుక్కాపూర్ మాందాపూర్ ఎనగండ్ల కోనాపూర్ రంగంపేట తదితర గ్రామాల కార్యకర్తలు బైకులపై అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందుకు వ్యతిరేకంగా పోరాటం చేసి రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పి బీజేపీ ప్రభుత్వాన్ని బలుపరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పుట్టి ప్రకాష్, పైతర బూత్ అధ్యక్షుడు కోరంపల్లి సురేష్, నాయకులు బండల సత్తి ఉన్నారు.

29న బాల బాలికలకు పరుగు పందెం పోటీ

నవతెలంగాణ-మెదక్ : నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఆగస్టు 29వ తేదీన బాల బాలికలకు 5కె, 2కె రన్ నిర్వహిస్తామని మెదక్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. బాలురకు 5కె పరుగును మెదక్ వెల్కమ్ బోర్డు నుంచి గాంధీనగర్ చౌరస్తా వరకు ఉంటుందని, బాలికలకు 2 కె రన్ మెదక్ బస్ డిపో నుంచి గాంధీనగర్ చౌరస్తా వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఉదయం 6 గంటలకు హాజరుకావాలని తెలియజేశారు. పూర్తి వివరాలకు 9676000372 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలి



నవ తెలంగాణ కొమురవెల్లి

రాజకీయ పార్టీల్లో ముదిరాజు కులస్తులకు సముచిత స్థానాలు కల్పించాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు, గొల్లపల్లి కిష్టయ్య, ఏల ప్రవీణ్ లు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తపాస్ పల్లి, కొమురవెల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల తో సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని అన్నారు.చట్టసభల్లో స్థానం కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయన్నారు. జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించిన పార్టీలకే ముదిరాజుల మద్దతు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కోల్ బాయ్ కనకయ్య, మేడికుంట శ్రీనివాస్, గొల్లపల్లి ఆంజనేయులు, ఈగ కనకరాజు ,పుట్ట కనకయ్య,కంకణాల బిక్షపతి, కంకణాల చంద్రమౌళి, పుట్ట కనకయ్య, పోచబోయిన కనకయ్య, కంకణాలు ఉప్పలయ్య, కనకరాజు, కంకణాల సాయిలు, పుట్ట రవి, తెలు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గొడుగుల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

విద్యార్థులు వానకాలంలో ఇబ్బందులు ఎదుర్కొకుండా సుమారు రూ.45 వేలు స్వంత ఖర్చులతో తయారు చేయించిన గొడుగులను మండల తోటపల్లి ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు పంపిణీ చేశారు. రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు విద్యార్థులకు అందజేస్తున్న సేవల స్ఫూర్తితో విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేసినట్టు సర్పంచ్ నర్సింగరావు తెలిపారు. అనంతరం విద్యార్థులు తమకు పంపిణీ చేసిన గొడుగులతో టీహెచ్ఆర్ పేరుతో ప్రదర్శన చేపట్టడం ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ,వార్డ్ సభ్యులు,ప్రభుత్వోన్నత పాఠశాల బోధన సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల సమావేశం పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీ ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బద్దిపడగ నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా అజీముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఉస్మాన్, సహాయ కార్యదర్శిగా నర్ర మహేష్, కోశాధికారిగా పిన్న వీరమల్లయ్య ఎన్నికయ్యారు.

కోర్టు భవనానికి అనువైన స్థల పరిశీలన

నవ తెలంగాణ -దుబ్బాక: దుబ్బాక పట్టణానికి సమీపంలో గల రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద, పట్టణ నడిబొడ్డున ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థలం, మండల రెవెన్యూ ఆఫీసర్ బిల్డింగ్ పరిసరాలను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురాంతో కలిసి ఆదివారం పరిశీలించారు. దుబ్బాకలో నూతనంగా నిర్మించ తలపెట్టిన 'జూనియర్ సివిల్ జడ్జి కం -జూనియర్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు' కోసం మూడు అనువైన స్థలాలను పరిశీలించారు. ఈ మూడు స్థలాలకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందజేయాలని తహశీల్దార్ జీనుక జయంత్ ను ఆదేశించారు.జూనియర్ సివిల్ జడ్జ్ చందన,ఎంపీడీవో వేలేటి భాస్కర్ శర్మ,ఆర్ఐ నరసింహారెడ్డి, సీనియర్ న్యాయవాదులు, కౌన్సిలర్ బాలకృష్ణ గౌడ్, కోర్టు, మున్సిపల్, ఎమ్మార్వో కార్యాలయాల పలువురున్నారు.

హుస్నాబాద్‌లో బీజేపీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

బీజేపీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో బిజెపి నాయకులు ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా బీజేపీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి విజయ్పాల్ రెడ్డి, కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కోకన్వీనర్ వేణు గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

చెలిమి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవ తెలంగాణ- గజ్వేల్

చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 54వ కార్యక్రమంగా ఆదివారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన దొడ్డి యాదగిరి ఇటీవలే అనారోగ్యంతో చనిపోయారు. అతని భార్య రేణుక రెండేళ్ల క్రితం చనిపోగా వారికి ముగ్గురు ఆడపిల్లలు.వీరు అనాథలుగా మిగిలిపోయారు. ఈ అమ్మాయిలలో పెద్ద అమ్మాయి శిరీష 8వ తరగతి,రెండవ అమ్మాయి శ్రావణి 4వ తరగతి చిన్న అమ్మాయి రిషిక 2వ తరగతి చదువుతున్నారు. అని వీరికి ఏ ఆధారం లేదు. వీరికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3500 విలువ గల నిత్యావసర సరుకులు, రూ.11,500లను అందజేశారు.

దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం

నవ తెలంగాణ - దౌల్తాబాద్

దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇందుప్రియాల్, మామ షాపూర్ గ్రామంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థి, యువత కమిటీలను వేశారు. యూత్ అధ్యక్షులుగా వీరమ్మ స్వామి, ఉపాధ్యక్షులు మెద్యల్ శ్రీనివాస్ , సోషల్ మీడియా అధ్యక్షులు వీరాం నర్సింలు, ఉపాధ్యక్షులు గుంజ బాలకృష్ణ, సల్వార్ లను ఎన్నుకోవడం జరిగింది. స్వరాష్ట్ర ఏర్పడ్డ తర్వాత సంక్షేమ పథకాలు ఆసర పింఛన్లు, రుణ మాఫీ, దళిత బంధు, గ్రుహ లక్ష్మీ లాంటి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ అందించి యువతను చైతన్య పరిచే క్రమంలో కేసీఆర్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామలకుమార్, ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వెంపల్లి శ్రీనివాస్ మరియు యూత్ నాయకులు దౌల్తాబాద్ బిఆర్ఎస్వీ మండల నాయకులు ప్రేమ్ కుమార్,కుమ్మరి నవీన్, రమేష్, మరియు గ్రామ యువత గుంటి గోపీ, సంబాగ స్వామి, జి నరేష్ వార్డు సభ్యులు తదితరులు గ్రామ యువత పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిధిలోని తీగుల్ గ్రామంలో నిర్మిస్తున్న భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని మెదక్ డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ఆదివారం పరిశీలించారు .గ్రామానికి చెందిన మండల రైతు బంధు అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి మరియు గ్రామ పార్టీ నాయకులు ఆర్థిక సహాయాన్ని కోరగా పార్టీ కార్యాలయ నిర్మాణానికి ఒక లక్ష రూపాయల విరాళం అందజేశారు. పార్టీ బలో పేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ గుండ రంగారెడ్డి, తీగుల్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ఎస్సి సేల్ అధ్యక్షులు జంగని ఐలయ్య, వార్డు మెంబర్ బట్టు ఎల్లారెడ్డి, దయ్యాలా భూమయ్య, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ ఎరువులు పంపిణీ

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో రైతులందరికీ సకాలంలో ఎరువు పంపించేస్తామని గజ్వేల్ ఏరియా బాబు నాయక్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్, కొండపాక, రాయపోల్ పరిధిలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఈ వర్షాకాలంలో 8610 మెట్రిక్ టన్నుల యూనియన్ పంపించేసామన్నారు. 2000 బస్తాలో 4 లారీల యూరియా రైతుల అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం లో యూరియా కొరత ఎక్కడ లేదని ఆయన తెలిపారు. ప్రతిరోజు రైతులకు అందుబాటు ఉంటుందని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం దశలవారీగా సీజన బట్టి యూరియా పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి









నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని బీఎల్ఓ ఎన్నికల అధికారులు ప్రసాద్ తెలిపారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఏడు, 8వ వార్డులో స్పెషల్ క్యాంపెయన్స్ బి ఎం ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ అక్టోబర్ 1 నాటికి ఓటర్ నమోదు చేసుకోవాలని అలాగే 18 సంవత్సరాలు అక్టోబర్ 1 నాటికి నిండిన వారు కూడా చేసుకోవాలని ఆయన సూచించారు. స్పెషల్ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా యువత, యువతి సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎన్నికల అధికారులు సూచించిన మేరకు ఆధార్ కార్డు, ఎస్-ఎస్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బి ఎల్ ఓ ఎన్నికల అధికారులకు అందజేయాలని వారు తెలిపారు. ఓటు ప్రతి ఒక్కరు హక్కుగా భావించి నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గంగిశెట్టి శిరీష రాజు, ఎప్మా అధికారి అల్వాల సుధా బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణను విడుదల చేసిన నేపథ్యంలో ఓటరు జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, తప్పుగా ఉన్న పేర్లు, చిరునామాలు ఇతర విషయాలను సవరణ చేసేందుకు వెసులుబాటు ఉందని మర్కుక్ తహశీల్దారు చంద్రశేఖర్‌రావు సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన మర్కుక్ లో అంగన్వాడీ లకు నూతన ఓటరు లిస్టును,ఓటరు దరఖాస్తు ఫామ్స్ ను బిఎల్వోలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం ఆగష్టు 26, 27, సెప్టెంబరు 2, 3, 2023న ప్రత్యేక క్యాంపేయిన్ తేదీల్లో అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవెల్ అధికారి బిఎల్వో అందుబాటులో ఉంటారని తెలిపారు. నూతన ఓటరు నమోదుకు ఫారం -6 ,ఓటరు జాబితా నుండి పేరు తొలగింపు కోసం ఫారం - 8 అలాగే నివాస ప్రాంతం అడ్రస్ మార్పు కొరకు ఫారం -8 ఏ ను వినియోగించ కోవచ్చునని సూచించారు .అర్హత కలిగిన వారందరూ కూడా ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన బిఎల్వోల ద్వారా ఓటు నమోదు, ఆధార్ లింకేజీ , ఆన్లైన్ ద్వారా ఓట్ల నమోదు ప్రక్రియ గురించి ఆయన వివరించారు. ఓటు హక్కు కోసం దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 31 వరకు ఉందన్నారు. ఆర్ఐ నర్సింలు, అంగన్వాడీ టిచర్లు శ్రీలత, అరుణమ్మ, జయమ్మ ఉన్నారు.

నవతెలంగాణ కొండపాక : కుకునూరుపల్లిలోని ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను గజ్వేల్ ఆర్ డి ఓ బన్సీలాల్ ఆదివారం పరిశీలించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఆయన వెంట కుకునూరుపల్లి తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి , ఆర్ ఐ సత్యనారాయణ బి ఎల్ ఓ లు శ్రీధర్ భాగ్య లక్ష్మి పరిపూర్ణ ఉన్నారు.

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును ఆదివారం బిఎల్ ఓ లు నమోదు చేశారు. ఓటరు యొక్క వివరాలలో తప్పుల సవరణ, ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలోని బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మండలంలో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని మానకొండూర్ నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేకాధికారి లక్ష్మీకిరణ్ సూచించారు.ఆదివారం మండల కేంద్రంతో పాటు కల్లేపల్లి గ్రామంలో బీఎల్ఓలు చేపట్టిన ఓటర్ నమోదు ప్రక్రియను ఎన్నికల ప్రత్యేకాధికారి లక్ష్మీకిరణ్ తహసిల్దార్ వెంకట్ రెడ్డితో కలిసి సందర్శించి తనిఖీలు చేశారు.18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ గా నమోదు చేసి,ఓటర్ల వివరాల్లోని తప్పులను సవరించి, మృతిచెందిన వారి వివరాలను తొలగించాలని ప్రత్యేకాధికారి లక్ష్మీకిరణ్ తెలిపారు.ఆర్ఐ రాజయ్య, బీఎల్ఓలు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు మేలు చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవ తెలంగాణ మిరు దొడ్డి

అన్ని వర్గాలకు మేలు చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన యువకులు పెద్ద సంఖ్యలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన వారికి ఎంపీ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమానికి చేసిన మేలు ఏమీ లేదని విమర్శించారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలవడం హర్ష నియమన్నారు. రాబోయే ఎన్నికల్లో మాయమాటలు చెప్పి మోసం చేస్తే బిజెపి, కాంగ్రెస్ నాయకులను సూచించారు. గతంలో దుబ్బాక నియోజకవర్గంలో మోసం చేసి గద్దెనెక్కిన నాయకుడికి ఈసారి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరిగినా తానే చేసినట్లు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దుబ్బాక ఉప ఎన్నిక ప్రచారంలో రైతులకు ఎడ్లు ,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని నేటికీ ఎవరికి ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. మాటలతో మోసం చేసే నాయకులకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, ప్రజలు వాస్తవాలను గ్రహించి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య జెడ్పీటిసి లక్ష్మీ లింగం, రవీందర్ సర్పంచు కవిత రాజు, సిద్దిపేట్ సిద్ది భారతి భూపతి గౌడ్ నంట బాపురెడ్డి తోట అంజిరెడ్డి నగరం రవి కైలాసం బాల నరసింహులు కిష్టయ్య తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి సహకారం

నవతెలంగాణ - దుబ్బాక: మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తానని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.శనివారం దుబ్బాక మున్సిపల్ కార్యాలయం ఎదుట డి.ఎం.ఎఫ్.టి నిధులు రూ.20 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన "హైడ్రాలిక్ ల్యాడర్ వాహనాన్ని "మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి తో కలిసి ఎంపి ప్రారంభించారు. మున్సిపల్ అభివృద్ధి కోసం మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను కలిసి ఇదివరకే టియుఎఫ్ఐడిసి నిధుల ద్వార రూ.20 కోట్లు ,ఇపుడు మరో రూ.10 కోట్లు మంజూరు చేశారని వివరించారు. కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు బత్తుల స్వామి,బాలకృష్ణ గౌడ్, కనకయ్య, బంగారయ్య, ఆస యాదగిరి,కో ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, బిఆర్ఎస్ నాయకులు బక్కి వెంకటయ్య,గోనెపల్లి సంజీవరెడ్డి, దొమ్మాట భూపాల్, పడాల నరేష్, దేవుని చంద్రయ్య నియోజకవర్గ హార్డ్ వర్కర్ పందు పలువున్నారు.

మల్లికార్జునతో నర్సారెడ్డి భేటీ

నవతెలంగాణ-గజ్వేల్: ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ గార్గేతో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి భేటీ అయ్యారు. శనివారం రాత్రి చేవెళ్ల సభ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పరిస్థితిని నర్సారెడ్డి ద్వారా ఆరా తీశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకునే పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. గజ్వేల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని నరసారెడ్డికి సూచించారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలని మల్లికార్జున్ గార్గే నర్సారెడ్డికి సూచించారు. గత ఆరు నెలలుగా గజ్వేల్ నియోజకవర్గం లోని ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పిలుపు కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని ఆయన దృష్టికి తీసుకుపో యారు. నర్సారెడ్డి శభాష్ అంటూ కితాబ్ ఇచ్చినట్లు క్షేత్రస్థా యి నాయకులు కార్యకర్తలు తెలిపారు. తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ ఎంపీ రాజయ్య పాల్గొన్నారు.

నేటి నుండి ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ-చేర్యాల : నేటి నుండి చేర్యాల మండల కేంద్రంలో ఎస్ జీ ఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ జీ ఎఫ్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ రఫత్ ఉమర్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రజెంటేషన్ హైస్కూల్లో ఆదివారం మండల విద్యాశాఖ అధికారి మొగుళ్ల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో క్రీడా పోటీల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ రఫత్ మాట్లాడుతూ నేడు బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, 29న, బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని,క్రీడలకు కావలసిన ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని పేర్కొన్నారు.మండల స్థాయిలో సెలెక్ట్ అయిన విద్యార్థులను సెప్టెంబర్ రెండో వారంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.అండర్ 14 విభాగంలో 6 నుండి 8వ తరగతి విద్యార్థులు 14 సంవత్సరాల లోపు ఉన్నటువంటి వారు మాత్రమే పాల్గొనవలసిందిగా, అండర్ 17 విభాగంలో 9వ, 10వ, తరగతి విద్యార్థులు 14 సంవత్సరాలు దాటిన ప్రతి విద్యార్థి అండర్ 17నే ఆడవలసి ఉంటుందని తెలిపారు. వ్యాయమ ఉపాధ్యాయులు కొండయ్య, కవిత, విశాల, అరుణ, రమేష్, సురేందర్ ,సంతోష్ , సురేష్ పాల్గొన్నా రు.

ముగిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-నంగునూరు: మండల కేంద్రమైన నంగునూరు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు మంగు వారి ధార్మిక సంస్థ చైర్మన్ మంగు రాధాకిషన్ రావు, ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యులు తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఉత్సవాలు జరిగాయని తెలిపారు.రెండవ రోజు సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం పండుగలా జరిపారు. వివిధ ప్రాంతాల్లో నుంచి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బాధిత కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

నవ తెలంగాణ - దౌల్తాబాద్: చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండలం ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన దొడ్డి యాదగిరి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే, అతని భార్య రేణుక రెండేళ్ల క్రితం చనిపోగా వారికి ముగ్గురు ఆడపిల్లలు.వీరు అనాథలుగా మిగిలిపోయారు. బాధిత కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ అన్ని విధాలుగా ఆదుకుంటామని అధ్యక్షుడు గుర్రం తులసీదాస్ అన్నారు. పెద్ద అమ్మాయి శిరీష 8వ తరగతి, రెండవ అమ్మాయి శ్రావణి 4వ తరగతి, చిన్న అమ్మాయి రిషిక 2వ తరగతి చదువుతున్నారు. వీరికి ఏ ఆధారం లేదు అని మన ఫౌండేషన్ దృష్టికి సభ్యులు చాలా మంది తెచ్చారు. వీరికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3500 విలువ గల నిత్యావసర సరుకులు 11500 నగదును మొత్తం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ మంగిలిపల్లి కిరణ్ కుమార్, కోశాధికారి దొంతుల ఆనంద్ సభ్యులు గుంటుకు శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు,నాగపురి రమేశ్,ఇబ్రహీం, పెద్దూరి శ్రీనివాస్, జూపల్లి బాల్ కుమార్, గుర్రం ఆంజనేయులు గౌడ్,నాగపురి బాబు సర్పంచ్ శ్యామలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుకునూరుపల్లిలో శ్రావణ బోనాలు

నవతెలంగాణ కొండపాక : కుకునూరుపల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఆదివారం అమ్మవారికి ఒడి బియ్యం, బోనాలు సమర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి భోజనాలు చేశారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కాసం నవీన్, ఉప్పల పాండురంగం, కుకునూరుపల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు స్రవంతి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆసరా

నవతెలంగాణ-జగదేవపూర్: జగదేవపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ముక్కెర రామచంద్రం గత రెండు సంవత్సరాల నుండి పక్షవాతం వచ్చి ఆరోగ్యం క్షీణించి నుంచి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఆదివారం విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులైన 2001- 2003 బ్యాచ్ కు చెందిన విశ్వతేజ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు రూ.45 వేల ఆర్థిక సహాయం, అతని పిల్లలకు కావాలసిన నోట్ బుక్స్,పెన్స్, అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు గులాం అహ్మద్, విజయ్, గణేష్, నవీన్, రవీందర్, నర్సింహారెడ్డి, నర్సింలు, జగదీష్, అమర్, చంద్రారెడ్డి, తదితరులున్నారు.

ముదిరాజులకు రాజకీయాలలో సముచిత గౌరవం కల్పించాలి

నవతెలంగాణ కొండపాక

ముదిరాజులకు రాజకీయాలలో సముచిత గౌరవం ఇచ్చిన పార్టీలకే ముదిరాజుల మద్దతు ఉంటుందని కొండపాక మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జీర్ర రాజు ముదిరాజ్ అన్నారు. ఆదివారం కొండపాక మండలం దుద్దెడలో ముదిరాజుల మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎంపీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. లేనిచో ముదిరాజులను విస్మరించిన రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని తెలిపారు. ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాస్, నరసింహులు, కొండల్, భాస్కర్, సుదర్శన్ , హరీష్ తదితరులు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ కొండపాక : జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వెలికట్ట గ్రామంలో చోటు చేసుకుంది. వెలికట్ట గ్రామానికి చెందిన అమ్ముల లక్ష్మణ్(25) తండ్రి ఆరు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. భాస్కర్, లక్ష్మణ్‌లను తల్లి అనసూయ వదిలిపెట్టి తల్లిగారి ఇంటికి వెళ్లిపోయింది. అప్పటినుంచి వీరిద్దరూ నానమ్మ వద్ద ఉంటున్నారు. లక్ష్మణ్ టైల్స్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. లక్ష్మణ్ కొన్ని రోజుల నుంచి తల్లిదండ్రులు లేరని బాధపడుతూ తాగుడుకు బానిసై తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి వెలికట్ట శివారులోని వాగు వద్ద వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాంపూర్‌లో బోనాల పండుగ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించారు. గ్రామ దేవతలకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

వర్షాలు కురియాలని ప్రజలంతా సుభిక్షంతో ఉండాలని కోరుకున్నారు. గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ కొండపాక

కొండపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రేపాక పర్శరాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.పది వేల ఆర్థిక సహాయం అందించారు.

ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ని మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం ఎంపీని కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి దుబ్బాక ఎమ్మెల్యే టికెట్ సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించామన్నా రు.ఎంపీని కలిసి వారిలో తొగుట బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చిలివేరి మల్లారెడ్డి, ఎల్లారెడ్డిపేట బుర్ర నర్సింలు,లింగంపేట్ మాజీ సర్పంచ్ గొడుగు ఐలయ్య,తొగుట మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు షేక్ అబిద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.


తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయే



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణలో కేసీఆర్ పాలనపై అన్ని వర్గాల్లో అసంతృప్తి నెలకొందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఉంటుందని ఆ పార్టీ అస్సాం ఎమ్మెల్యే అమియా కేఆర్ భుయాన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దేవి గార్డెన్ లో ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ లో భాగంగా జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణా అభివృద్ధి కావాలంటే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలన్నారు. బీజేపీ తోనే అన్ని వర్గాలకు సమ న్యాయం లభిస్తుందని తెలిపారు. ఈ నెల 20నుండి 27వరకు సిద్దిపేట నియోజక వర్గంలో తిరిగి వివిధ కార్యక్రమలలో పాల్గొన్నానని, ఎక్కడ అభివృద్ధి దాఖలాలు కనిపించలేదని అన్నారు. విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, రైతులతో తాను కలిపి మాట్లాడానని అందరూ ప్రభుత్వ పనితీరుతో విసిగిపోయారని , మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఈసారి ప్రజలు భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు వంగా రామచంద్ర రెడ్డి, ఉపేందర్ రావు, ఉడత మల్లేశం యాదవ్, గోనె మార్కండేయులు, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం



నవ తెలంగాణ రాయపోల్

రాబోయే శాసన సభ ఎన్నికలలో దుబ్బా క నియోజకవర్గ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి దుబ్బాక నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని మరోసారి నిరూపిస్తామని రాయపోల్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ స్థాపిం చినప్పటి నుండి టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారని, 2004 నుండి 4 పర్యాయాలు దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగ రెడ్డిని భారీ మెజార్టీతో నియోజకవర్గ ప్రజలు గెలిపించడం జరిగిందన్నారు. ఆయన మరణాంతరం కొంత మంది స్వార్థపూరిత నిర్ణయాల వల్ల సోలిపేట సుజాత రామలింగారెడ్డి అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగింద న్నారు. ఉప ఎన్నికలలో గెలిచిన బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఫోటోలు దిగి నేనే తీసుకొచ్చాను అని తప్పుడు ప్రచారం చేసుకోవడం తప్ప చేసింది ఏం లేదన్నారు. ఉప ఎన్నికలలో ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గెలిచాడు. గెలిచిన తర్వాత ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. దుబ్బాక నియోజకవర్గం ఉద్యమాలకు పెట్టిన పేరని ఇక్కడ ప్రజలు చైతన్యవంతమైన ఆలోచనలతో ఉంటారని రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే రఘునందన్ రావుకు గుణపాఠం చెప్పడం తప్పదన్నారు.

ఓపెన్ జిమ్ ఇలా.. వ్యాయామం చేసేదేలా?



నవ తెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి 4వ వార్డులో ఉన్న ఓపెన్ జిమ్ పరిసరాల్లో పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగాయి. వ్యాయామ పరికరాలకు ఆనుకొని ఏపుగా పెరగడంతో ప్రజలకు అసౌకర్యంగా ఉంది. ఓపెన్ జిమ్ కు వచ్చే ప్రజలు ఈ గడ్డి, పిచ్చి మొక్కల వలన ఇబ్బంది పడుతున్నారు. దీంతో వ్యాయామం చేయాలన్న ఆసక్తి తగ్గుతుందని దుంపలపల్లి వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు, పాలకులు ప్రత్యేక చొరవ చూపించి ఓపెన్ జిమ్ పరిసరాలను శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

నిరుపేదలకు ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్



నవ తెలంగాణ- గజ్వేల్

నిరుపేదలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటూ ఆర్థిక భరోసా ఇస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన ఎర్ర స్వప్నకు రూ.60 వేలు, దర్శి మల్లమ్మకు రూ.25 వేల చెక్కులను మంత్రి హరీశ్‌రావు సహకారంతో మంజూరు కాగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ నిధి నిరుపేదలకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిలిచిందని అన్నారు. ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం అని కుటుంబ పెద్ద కొడుకుగా వ్యవహరిస్తూ కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న పేద వారికి దరఖాస్తు చేసుకున్న వెంటనే తన నిధి నుండి విరివిగా డబ్బులు మంజూరు చేస్తున్న విధానమే కేసీఆర్ గారి గొప్ప మనసుకు తార్కాణంగా పేర్కొనవచ్చు అన్నారు. మ్యానిఫెస్టోలో ఉన్నవి అమలుచేయడామే కాకుండా చెప్పనివి కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేయడామే బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రధాన విధానం అని అన్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, వడ్ల నరేశ్, కొత్తపల్లి రామగౌడ్, బాలయ్య, రాములు గౌడ్, కిష్టారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, వార్డు సభ్యుడు నాంపల్లి, జగన్ గౌడ్, రాజయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి లో 7వ వార్డు చెందిన బడే భాస్కర్ మృతి చెందారు. అతని కుటుంబాన్ని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆదివారం అతని నివాసం వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ వర్కింగ్ అధ్యక్షులు మన్నే కృపానందం నాయకులు బడే రవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వధువుకు ఎంపీపీ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-చేగుంట
పట్టణ కేంద్రానికి చెందిన గంట తులసమ్మ శంకరయ్యల కూతురు స్వాతి వివాహానికి ఆదివారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ రూ.10,000 లు ఆర్థిక సహాయం నేరుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి కేసీఆర్ పాలన వస్తుందన్నారు.

మృతురాలి దశదినకర్మకు జెడ్పీటీసీ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట
గత వారం రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన దండు జ్యోతి అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారు. ఆమె దశదిన కర్మ నిమిత్తం జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ రూ.5000ల ఆర్థిక సహాయం నిత్యావసర సరుకులను ఆదివారం అనుచరుల ద్వారా మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు జాల పోచయ్య, తాడెం శ్రీకాంత్, దండు నర్సింలు, కురుమ కుమార్, దండు సురేందర్, దండు పోచయ్య, తదితరులు పాల్గొన్నారు

దేవస్థానం బోర్డు సభ్యురాలిని కలిసిన ఎంపీపీ



నవతెలంగాణ- చేగుంట
తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యురాలి గా నియమితులైన శ్రీమతి గడ్డం సీతా రంజిత్ రెడ్డిని చేగుంట మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆదివారం హైదరాబాద్ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్టా మూర్తి,మహేష్,జానీ గౌడ్, స్వామి,క్రిష్ణ పాల్గొన్నారు.

ఘనంగా నందు జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-నిజాంపేట
మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్ రెడ్డి జన్మదినాన్ని జిల్లా అధికార ప్రతినిధి చిమ్మనమైన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదినాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్త నుంచి రాష్ట్ర నాయకుల వరకు ఎదిగిన నందు జనార్దన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేష్, మహంకాళి బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్, మండల బీజేవైఎం జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ గౌడ్, గజం రాజు, నరేష్, రాజేశ్వర్ రెడ్డి, ఆకుల రమేష్, బోయిని ప్రణయ్ కుమార్, బోయిని రమేష్ రెడ్డి, నరేష్, నాలం నాగరాజు, నక్క మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-చేగుంట
చేగుంట పట్టణ కేంద్రం 14వ వార్డులో స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ ఆదివారం సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.10 లక్షలతో సీసీ రోడ్లు వేస్తున్నామని, దాదాపుగా సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను, పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అన్నం శ్రీలత రవి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

చిరుత పులి కలకలం

- దూడను చంపి తిన్న చిరుత పులి

నవతెలంగాణ-వెల్దుర్తి
మాసాయిపేట మండలం చెట్ల తిమ్మయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలో పులిగుట్ట తండా పరిసరాల్లో చిరుతపులి సంచారం కలకలం రేపింది. శనివారం రాత్రి మాలోతు కృష్ణ రోజువారిలాగే తన పొలం వద్ద పాడి పశువులను కట్టివేసి రాత్రి ఇంటికి తిరిగి వచ్చి భోజనం చేసి పడుకున్నారు. ఆదివారం ఉదయం పొలం వద్దకు వెళ్లి కట్టివేసిన పశువుల వద్దకు వెళ్లి చూడగా అందులో ఒక దూడను గుర్తుతెలియని అడవి జంతువు చంపివేసి సగభాగం తిన్న కళేబరం పడి ఉందని కృష్ణ గ్రామస్తులకు, అడవి శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారి ఓం ప్రకాష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా పాదముద్రనుబట్టి దూడను చంపిన దానిని బట్టి చంపిన జంతువు చిరుత పులిగా నిర్ధారించారు. బాధితులు కృష్ణకు నష్టపరిహారం చెల్లించడానికి ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు.



ఎస్వీ సూపర్ మార్కెట్ రెండోవార్షికోత్సవం

నవతెలంగాణ-చేగుంట
మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర ఎస్వి సూపర్ మార్కెట్ రెండో వార్షికోత్సవం సందర్భంగా మార్కెట్ ఆవరణలో ప్రొప్రైటర్ దుబాష్ గోపి పంచాయతీ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ హాజరై గ్రామపంచాయతీ కార్మికులకు చీరలను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్వి మార్ట్ యజమాని దుబాష్ గోపి మాట్లాడుతూ సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు గడుస్తుందని, తమ వద్ద అన్ని నిత్యావసర సరుకులు సరైన ధరలకే లభిస్తాయని, ఎటువంటి మోసం లేదని, నాణ్యత ప్రమాణాలు కలిగిన సరుకులే అమ్ముతున్నామన్నారు. ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సఫాయి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రావణమాసం పురస్కరించుకొని శత రుద్రభిషేక ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వెల్దుర్తి
మండల కేంద్రంలో పూర్వీకుల కాలంలో అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో గత 20 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో శత రుద్రం లలిత పారాయణం ఆనవాయితీగా నిర్వాణ కార్యక్రమం చేయడం జరిగిందని ఆలయ ట్రస్టు నిర్వాహకులు తెలిపారు అందులో భాగంగా ఆదివారం శంషాబాద్ చెందిన నీరజ రాజేంద్ర రావు ఆధ్వర్యంలో శత రుద్రభిషేక లలిత పారాయణం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు రాజరాజేశ్వరి అమ్మవారు భక్తులకు కోరిన కోరికలు తీర్చే కలపవల్లిని అమ్మవారిని దర్శించుకోవడం వలన మనసు ప్రశాంతత నిగ్రహణశక్తి కలిగి ఉంటారన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పూజార్లు భారీ ఎత్తున పాల్గొని శత రుద్రాభిషేకం అఖండ దీపారాధన వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. పూజలో పాల్గొన్న మహిళలకు అమ్మ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు ట్రస్టు నిర్వాహకులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-నార్సింగి
మండల బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల మహంకాళి (45) గత కొద్ది కాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మహంకాళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కొడుకు చదువుకు అయ్యే ఖర్చులను తానే స్వయంగా భరిస్తానని, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ నిచ్చారు. మృతుడు ఏ రాజకీయ పార్టీ నాయకుడని చూడకుండా ఎంపీ అసలైన ప్రజా నాయకుడిలా మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాననడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వైస్ ఎంపిపి ఆకుల మల్లేష్ గౌడ్, ఎఎంసీ మాజీ డైరెక్టర్ రబ్బానీ, వార్డు సభ్యులు ఫరీద్, జమీర్, మాజీ టెలికాం బోర్డు సభ్యుడు అంచనూరీ రాజేష్, యూత్ నాయకుడు రాజశేఖర్, పార్టీ నాయకులు ము, గుర్రాల స్వామి, పార్టీ సీనియర్ నాయకుడు శ్రీపతి రావు తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ-నార్సింగి
గత కొద్ది కాలంగా క్యాన్సర్ వల్ల అనారోగ్యంతో బాధపడుతున్న నార్సింగి మండల బీజేపీ అధ్యక్షుడు గుర్రాల మహంకాళి (45) ఆదివారం మృతి చెందాడు. మండల వ్యాప్తంగా బీజేపీ పటిష్టతకు ఎంతో పాటు పడ్డ నాయకుని మృతితో పార్టీ నాయకులు కార్యకర్తలు విస్మయానికి గురయ్యారు. మహంకాళి మృతి విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పార్థీవ దేహంపై పార్టీ జెండా కప్పారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. బీజేపీ సహాయ సహకారాలు మహంకాళి కుటుంబానికి ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహంకాళి మృతి తీరని లోటని, పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా ఉండి మండలంలో పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశాడని, తాము మంచి నాయకుడిని కోల్పోయామని బాధ పడ్డారు. అంత్యక్రియల్లో చేగుంట మండలం పులిమామిడి కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ సీనియర్ జర్నలిస్ట్ దుబ్బాక బీజేపీ నియోజకవర్గ నాయకుడు రాజగోపాల్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయం

- ముదిరాజులు ఏకగ్రీవంగా తీర్మానం

నవ తెలంగాణ-కొమురవెల్లి
వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వెయ్యబోమని అయినాపూర్ ముదిరాజులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆదివారం మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి ఆధ్వర్యంలో అయినాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక నిర్వహించారు. సంఘం అధ్యక్షులుగా పాశం రమేష్, ఉపాధ్యక్షుడిగా మల్లం బాలయ్య, కార్యదర్శిగా దండు నర్సింలు, డైరెక్టర్‌గా తేలు పెద్దులు, మోకు మైపాల్, తేలు బాలయ్య, ఉల్లంపల్లి సాయిలు, మల్లం కృష్ణ, చింతల కనకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇస్తారి మాట్లాడుతూ ముదిరాజులకు ఎమ్మెల్యే సీట్లు ఇవ్వని బీఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయమని తీర్మానం చేసినట్టు తెలిపారు. చట్టసభల్లో సీట్లు ఇయ్యని కెసిఆర్ పార్టీకి ఓట్లు ఎలా వేయాలని ప్రశ్నించారు. కెసిఆర్ వైఖరి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో బీసీలు పూర్తిగా పార్టీకి దూరమవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో రసూల బాద్ ఉప సర్పంచ్ అన్ని బోయిన సురేష్, వార్డు సభ్యులు దండు బాలచందర్, సున్నం కనకయ్య, బరిగే కిష్టయ్య ,మల్లన్న ,నరసింహులు డికొండ నరసింహులు, అన్నబోయిన నర్సింలు, శంకరయ్య, నరేష్, సున్నం యాదగిరి, మూడు వందల మంది సభ్యులు పాల్గొన్నారు.

